సాక్షి 24|7

కృష్ణా జిల్లా


బుధవారం 3-1-2018

■ పుస్తకం.. హస్తభూషణం



9లో

- ■ విజయవాడ సత్యనారాయణపురంలో మూడంతస్తుల భవనం కబ్జా
- ■ డిపాజిటర్లను ముంచేసిన వివాదాస్పద సంస్థ ఆస్తి
- ■ లెక్కల్లో చూపించకుండానే స్వాహా
- ■ టీడీపీ ప్రజాప్రతినిధి బాగోతం



బినామీ భవనం.. అయినా వదలం..

అసలే డిపాజిటర్లను ముంచేసిన సంస్థ. అధికారిక జాబితాలో చూపించకుండా బినామీగా ఉన్న ఓ భవనం. విలువ రూ.3కోట్ల పైమాటే. ఉన్నది వివాదాస్పద ప్రజాప్రతినిధి ఇలాకాలో. ఇంకేం.. ఆయన కన్ను పడనేపడింది. ఆ భవనం ఇప్పుడు కబ్జాకు గురైంది. పోలీసు యంత్రాంగమూ మౌనముద్ర దాల్చింది. ఆ సంస్థ నిర్వాకంతో మోసపోయిన వేలాదిమంది డిపాజిటర్లు, ఏజెంట్లు 'అగ్గి'మీద గుగ్గిలమవుతున్నా.. విజయవాడ సత్యనారాయణపురంలో కబ్జా మాత్రం తెరచాటుగా జరిగిపోయింది.

2లో

మా ఊరు..

- ■ జన్మభూమి సభల్లో అడుగడుగునా నిరసనలు
- ■ సమస్యలు పరిష్కరించకుండా సభలెందుకని ప్రశ్న
- ■ ప్రజల తరఫున అధికారులను నిలదీసిన వైఎస్సార్ సీపీ నేతలు

ఎందుకొచ్చారు



జగ్గయ్యపేట జన్మభూమిలో నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నేత ఉదయభాను, ఇతర నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా నిర్వహిస్తోన్న మా ఊరు– జన్మభూమి సభల్లో ప్రజల నుంచి నిరసన గళం వినిపిస్తోంది. గత జన్మభూమి సమస్యలే పరిష్కరించకుండా మళ్లీ మా ఊరు ఎందుకొచ్చారంటూ పాలకులు, అధికారులను ప్రశ్నిస్తున్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల మంజూరు వంటి అనేక పథకాలను టీడీపీ కార్యకర్తలే కట్టబెడుతూ అర్హులైనప్పటికీ మిగిలిన వారికి అన్యాయం చేస్తున్నారంటూ మండిపడ్డారు. జిల్లాలోని నూజివీడు, జగ్గయ్యపేటలో వైఎస్సార్ సీపీ నేతలు ప్రజా సమస్యలపై అధికారులను నిలదీశారు.

7లో



విజయవాడ ప్రభుత్వాస్పత్రి వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులు

వైద్యం బంద్

మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంఐసీ)ను రద్దు చేసి నేషనల్ మెడికల్ కమిషన్ యాక్ట్ -2017 పార్లమెంటులో ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ జిల్లాలో వైద్యులు మంగళవారం బ్లాక్‌డే పాటించారు. ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఓపీ, లేబొరేటరీ సేవలను నిలిపివేశారు.

2లో

■ దివిసీమ వైభవ ప్రతీక



మెయిన్‌లో

■ నాటిక.. సమాజ వీచిక




7లో

నాలుగు రెవెన్యూ మండలాలుగా విజయవాడ 12లో

వైద్యం బంద్

- జిల్లా వ్యాప్తంగా నిలిచిన ఓపీ వైద్య సేవలు
- ఎన్ఎంసీ ఏర్పాటుకు నిరసనగా బ్లాక్‌డే పాటించిన వైద్యులు
- నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలియచేసిన వైనం
- ఎన్ఎంసీ దిష్టిబొమ్మ దహనం చేసిన జూడాలు



ఓపీ సేవలు నిలిపివేస్తున్నట్లు ఆంధ్రా హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేసిన బోర్డు

లబ్బీపేట(విజయవాడతూర్పు): స్వాతంత్ర్యం రాక పూర్వమే ఏర్పాటైన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ)ను రద్దు చేసి నేషనల్ మెడికల్ కమిషన్ యాక్ట్ 2017(ఎన్ఎంసీ) బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టడాన్ని నిరసిస్తూ వైద్యులు మంగళవారం బ్లాక్‌డే పాటించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ అవుట్‌పేషెంట్స్ సేవలతోపాటు, లేబొరేటరీ సర్వీసులను నిలిపివేసి బంద్ పాటించారు. అత్యవసర సేవలకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్ఎంసీను అంగీకరించేది లేదని, అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని, అందుకు దారితీసే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

నిలిచిన ఓపీ సేవలు

జిల్లాలో పలు కార్పొరేట్ ఆస్పత్రుల ఎదుట ఈ రోజు ఓపీ సేవలు బంద్ అంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. అవుట్ పేషెంట్ విభాగం సిబ్బంది ఆస్పత్రిల ఎదుటే నిరసనలు తెలిపారు. వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ముందుగానే తెలియచేయడంతో రోగులు తక్కువ సంఖ్యలోనే ఆస్పత్రులకు వచ్చారు. వారిలో అత్యవసరమైన వారికి పరీక్షలు చేయగా, మిలిగిన వారు తిరిగి వెళ్లిపోయారు. దీంతో వైద్య బంద్ సక్సెస్ అయినట్లు ఐఎంఏ ప్రతినిధులు తెలిపారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులతోపాటు లేబొరేటరీ యాజమాన్యాలు మధ్యాహ్నం వరకూ సేవలను నిలిపివేసి బంద్ పాటించాయి. దీంతో క్లినిక్‌లు వెలవెలపోయాయి.

ఐఎంఏ హాల్ వద్ద నిరసన

గవర్నర్‌పేటలోని ఐఎంఏ హాలు వద్ద వైద్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం తెలిపారు. ఈ రోజు వైద్య చరిత్రలో బ్లాక్ డేగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఐఎంఏ నగర అధ్యక్షుడు డాక్టర్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ వైద్య రంగానికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తోందన్నారు. అల్లోపతి వైద్యులతోపాటు, ఆయుర్వేద వైద్యులను సైతం కమిషన్‌లో చేర్చడం దారుణమైన విషయంగా పేర్కొన్నారు. ఆయుర్వేద, హోమియో, యునానీ, నేచురోపతి వైద్యులకు బ్రిడ్జి కోర్సు శిక్షణ ఇచ్చి అల్లోపతి వైద్యానికి అనుమతించడం అంటే ప్రజారోగ్యంతో చెలగాటమాడటమేనని చెప్పారు. కార్యక్రమంలో సెక్రటరీ డాక్టర్ రసిఖ్ సంఘీ, ఆంధ్రా హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పీవీ రమణమూర్తి, ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ వెంకటేశ్వరు, డాక్టర్ రామ్‌ప్రసాద్, డాక్టర్ కార్తీక్, డాక్టర్ పీఎంసీ నాయుడు, డాక్టర్ ఎం రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

జూడాల నిరసన

ఐఎంఏ బ్లాక్‌డేగా పిలుపునిచ్చిన నేపథ్యంలో జూనియర్ వైద్యులు సిద్ధార్థ వైద్య కళాశాల వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నేషనల్ మెడికల్ కమిషన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. వైద్య విద్యార్థులకు తీరని ద్రోహం చేసే ఎన్ఎంసీ బిల్లును ఆమోదించవద్దంటూ నినదించారు. వీరికి ప్రభుత్వ వైద్యుల సంఘం సైతం సంఘీభావం తెలిపింది. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నత్తా భరత్‌రావు, ఐఎంఏ నగర అధ్యక్షుడు డాక్టర్ బోస్, పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజనుల జీవితాలతో ఆడుకోవద్దు

ఆకాశ దీపాలను వదిలిన ఏపీ గిరిజన సంఘాల జేఏసీ



ఆకాశ దీపాలను ఎగరవేస్తున్న జేఏసీ నాయకులు

విజయవాడ(భవానీపురం): బోయిలను ఎస్టీ జాబితాలో చేర్పించి గిరిజనుల బతుకులను అంధకారంలోకి నెట్టే ప్రయత్నాన్ని తిప్పికొట్టేందుకు ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పలు సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు పేర్కొన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి మంగళవారం రాత్రి నివాళులర్పించి ఆకాశ దీపాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 48 గంటలపాటు మహా సంకల్ప దీక్ష కార్యక్రమాన్ని గిరిజన సంఘాల జేఏసీ, ట్రైబల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తలపెట్టినట్లు చెప్పారు. చీకటి నిండిన గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ కుట్రపూరితమైన నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ, బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్, వైఎస్సార్ సీపీ నగర అధికార ప్రతినిధి మనోజ్ కొఠారి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కట్టా మల్లేశ్వరరావు, జేఎమ్‌బీ గిరిజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కట్టా సాంబయ్య, జీఆర్‌పీఎస్ చైర్మన్ మేడా కృష్ణ, జేఏసీ ఉపాధ్యక్షుడు ఇట్టా బాబూరావు, మాజీ డెప్యూటీ మేయర్ గ్రిటన్ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

విజయవాడ(కృష్ణలంక): లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి కనకదుర్గమ్మ వారధిపై చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలానికి చెందిన దొప్పలపూడి సతీష్‌కుమార్ (35) మంగళవారం సాయంత్రం విజయవాడ నుంచి గుంటూరు వైపునకు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. వారధిపై 18వ నంబర్ ఖానా వద్దకు వచ్చే సరికి మితిమీరిన వేగంతో వెనుక నుంచి వచ్చిన గూడ్స్ లారీ బలంగా బైక్‌ను ఢీకొట్టింది. దీంతో సతీష్‌కుమార్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై సమాచారం అందుకున్న కృష్ణలంక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోర్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దుర్గమ్మ నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం



దాతలకు అమ్మవారి చిత్రపటం అందచేస్తున్న ఆలయ అధికారులు

విజయవాడ(ఇంద్రకీలాద్రి): దుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదాన పథకానికి నగరానికి చెందిన భక్తుడు రూ. లక్ష విరాళంగా అందచేశారు. సూర్యారావుపేటకు చెందిన పీ. రవి కుటుంబ సమేతంగా మంగళవారం అమ్మవా రిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. ఆలయ అధికారులను కలిసి అన్నదానానికి రూ.1,11,116 విరాళాన్ని సమర్పించారు. అనంతరం అధికారులు దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను ఇచ్చారు.

బినామీ భవనం.. అయినా వదలం..

సాక్షి, అమరావతిబ్యూరో: ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా డిపాజిట్లు వసూలుచేసి మోసం చేసిన పెద్ద సంస్థ వ్యవహారం వివాదాస్పదమైంది. డిపాజిటర్లు, ఏజెంట్ల ఆందోళనలతో హైకోర్టు వరకూ వ్యవహారం వెళ్లింది. ఆ సంస్థలో కీలక పాత్ర పోషించిన ఒకరి బినామీ పేర్లతో విజయవాడలో కొన్ని ఆస్తులు కూడబెట్టారు. వాటిలో సత్యనారాయణపురంలోని మూడంతస్తుల భవనం కూడా ఉంది. సంస్థ వ్యవహారాలు బాగా సాగిన కాలంలో ఆ భవనాన్ని తమ అతిథి గృహంగా వాడుకున్నారు. ఆ సంస్థ డిపాజిటర్లను మోసం చేయడంతో వివాదం తలెత్తింది. న్యాయస్థానం జోక్యంతో ఆ సంస్థ ఆస్తులను అటాచ్ చేశారు. ఆ సమయంలోనే బినామీ పేర్లతో ఉన్న ఈ భవనాన్ని సంస్థ ఆస్తుల జాబితాలో చూపించకుండా జాగ్రత్తపడ్డారు. కాగా, బాధితులు ఆందోళనలు చేస్తున్నందున ఆ భవనానికి రాకపోకలు దాదాపు నిలిపివేశారు. దాదాపు ఏడాదికిపైగా ఆ భవనానికి ఆ సంస్థకు చెందినవారు ఎవరూ రావడమే లేదు. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం దాని విలువ దాదాపు రూ.3కోట్ల పైమాటే. మరి ఇంతటి విలువైన భవనం ఏడాదిగా అతీగతీ లేకుండా ఉంది.

ఆయన కన్ను పడింది మరి

అసలే అది కబ్జాలు, సెటిల్‌మెంట్లకు పేరుపడిన ప్రాంతం. మూడున్నరేళ్లుగా కబ్జాలు, సెటిల్‌మెంట్లలో హల్‌చల్ చేస్తున్న ప్రజాప్రతినిధి అడ్డా. ఆయన కన్ను ఆ భవనంపై పడనే పడింది. దీంతో సెటిల్‌మెంట్లలో తనకు కుడిభుజంగా ఉంటున్న ఓ కార్పొరేటర్‌ను రంగంలోకి దించి పావులు కదిపారు. ముందుగా ఆ భవన ప్రాంగణంలో ఆ కార్పొరేటర్ తమ వాహనాలను పార్కింగ్ కోసం వాడుకున్నారు. కొన్ని రోజుల తరువాత అక్కడే తాత్కాలిక కార్యాలయం మాదిరి ఏర్పాటు చేసుకున్నారు. విషయం తెలిసిన సంస్థకు చెందిన ఒకరు వచ్చి అభ్యంతరం తెలిపారు. 'ఏదైనా ఉంటే ఆయనతో మాట్లాడుకోవాలి. ఇక్కడ గొడవ చేస్తే బాగుండదు.' అని హెచ్చరించారు. దీంతో ఆ సంస్థ ప్రతినిధి ప్రజాప్రతినిధిని కలిశారు. 'ఆ భవనాన్ని సంస్థ అధికారిక ఆస్తుల జాబితాలో ఎందుకు చేర్చలేదు. అనవసరంగా గొడవ చేయొద్దు. ఇలాంటి బినామీ ఆస్తులు ఎన్ని ఉన్నాయో అన్నీ బయటకు వస్తాయి' అని హెచ్చరించారు. ఆ భవనంపై ఆశలు వదులుకోవాలని తేల్చిచెప్పారు. తమ ప్రాంతంలో ఉన్న బాధితులకు విషయం చెబితే పరిస్థితి చెయ్యి దాటుతుందని కూడా హెచ్చరించారు. దీంతో విషయం అర్థమై ఆయన మౌనంగా అక్కడి నుంచి వెళ్లిపోయారు.



బాధితులకు బురిడీ

నిబంధనల ప్రకారం ఆ భవనాన్ని ఆ సంస్థ ఆస్తుల జాబితాలో చూపించాలి. తద్వారా డిపాజిటర్లు, ఏజెంట్ల సమస్య పరిష్కారానికి ఆ ఆస్తిని కూడా వినియోగించాలి. కానీ, టీడీపీ ప్రజాప్రతినిధి అందుకు విరుద్ధంగా వ్యవహరించారు. ఇతర బినామీ ఆస్తులను కాపాడుకోవాలంటే ఆ భవనాన్ని తనకు వదిలేయాలని బేరం పెట్టారు. తద్వారా రూ.3కోట్ల విలువైన భవనాన్ని తన ఆధీనంలోకి తీసుకున్నారు. మరోవైపు ఈ వ్యవహారం సత్యనారాయణపురంలో బహిరంగ రహస్యంగానే మారినా పోలీసులు మాత్రం స్పందించడమే లేదు. నిబంధనల ప్రకారం ఆ భవనం విషయాన్ని కూడా న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లాలి. కానీ, ప్రజాప్రతినిధికి అడ్డదారిలో ప్రయోజనం కలిగించేందుకు పోలీసు యంత్రాంగం కూడా మౌనముద్ర వహిస్తోంది. ఆ సంస్థ నిర్వాకంతో మోసపోయిన వేలాదిమంది డిపాజిటర్లు, ఏజెంట్లు పరిస్థితి ఇప్పటికీ అగమ్యగోచరంగానే ఉంది.

సాక్షి పండుగ సంబరాలు 10వ రోజు డ్రా విజేతలు

వేదిక: రాపోర్ట్, యం.జి.రోడ్, విజయవాడ.

బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	షోరూం పేరు
బంపర్ బహుమతి	067469	ఎస్. రామకృష్ణ	సోనోవిజన్
మొదటి కన్సులేషన్	024151	సుధ	ప్రాఫిట్ షూ కంపెనీ
రెండవ కన్సులేషన్	020059	రాజారెడ్డి	దారస్ మొబైల్స్
మూడవ కన్సులేషన్	066296	యం. అంజమ్మ	సోనోవిజన్
నాల్గవ కన్సులేషన్	066271	వై. మురళీధర్	సోనోవిజన్
ఐదవ కన్సులేషన్	023552	కె. క్రాంతి	ప్రాఫిట్ షూ కంపెనీ

సాక్షి పండుగ సంబరాలు

(డి. 03-01-2018)
11వరోజు డ్రా నేటి సాయంత్రం 4 గంటలకు
వేదిక santosh automotors pvt. ltd. యం.జి.రోడ్, కానూరు, విజయవాడ.

గమనిక: సోనోవిజన్, కళానికేతన్, బిగ్‌సి, కో-స్పాన్సర్స్ మరియు ఈపేజీలో ప్రచురించిన షోరూమ్‌లలో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్స్ పొందండి

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కైకలూరు : బి.శ్యామలరాజు - 9010855504 ; కలిదిండి : ఇస్రాయెల్ - 9849970637
ముదినేపల్లి రూరల్ : జి. రామ్మోహనరావు -9705580373; మండవల్లి : బీవీ వీరాంజనేయులు - 9010855536



అగ్ని ప్రమాదంలో వృద్ధుడి మృతి

ఆవకూరు (కలిదిండి) : మండలంలోని ఆవకూరు గ్రామంలో మంచంపై కూర్చుని చుట్ట కాల్చుకుంటూ ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఒంటికి గాయాలై ఆస్పత్రిలో మృతి చెందిన వృద్ధుడి ఘటనపై కలిదిండి పోలీసులు కేసు నమోదు చేశారు. సంకరపు వీర్ల వెంకయ్య (70) అనే వృద్ధుడు మంచంలో ఉంటూ వృద్ధాప్యాన్ని గడుపుతున్నాడు. డిసెంబరు 29వతేదీన మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో చుట్ట వెలిగించుకునే ప్రయత్నంలో అగ్గి పుల్ల జారి మంచంపైనున్న దుప్పటిపై పడింది.దీంతో దుప్పటితో పాటు వృద్ధుని శరీరం కాలిపోయింది. ఇంట్లోనుంచి పొగవస్తుందని గమనించిన పక్కింటి మహిళ నాగుల దుర్గ మరికొందరు వచ్చి వెంకయ్యను మచిలీపట్నం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించారు. వెంకయ్య సోమవారం రాత్రి మృతి చెందినట్లు వెంకయ్య కుమారులు సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

నేడు శ్రీహరిపురంలో పల్లె నిద్ర

ముదినేపల్లిరూరల్: పార్టీ ఆదేశాల మేరకు మండలంలోని శ్రీహరిపురంలో బుధ, గురు వారాల్లో రచ్చబండ-పల్లెనిద్ర కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) మంగళవారం తెలిపారు. పార్టీ నేతలు,కార్యకర్తలు కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని కోరారు.

రేపటి నుంచి గోదాదేవి జీవిత చరిత్ర

కైకలూరు : గోదాదేవి జీవితచరిత్ర, సత్యసాయి సేవా వైభవం అనే అంశాలపై స్థానిక సత్యసాయి సేవా సమితి మందిరంలో 4వతేదీ నుంచి 9వతేదీవరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. జెడ్పీటీసీసభ్యురాలు బొమ్మన బోయిన విజయలక్ష్మి కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. మందిరంలో బొమ్మల కొలువు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులతో 'ఆటలా'?

- జన్మభూమిలో విద్యాశాఖ విపరీత ధోరణి
- ఉదయం 6.30 గంటలకే రావాలని హుకుం
- ఎముకలు కొరికేస్తున్న చలి
- విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహం

ముదినేపల్లిరూరల్ : విద్యాశాఖ విపరీత ధోరణులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను భ్రష్టు పట్టిస్తున్నాయి. ప్రభుత్వ పథకాల ప్రచార వేదికలుగా పాఠశాలలను మార్చివేస్తోందనే విమర్శలు మూటగట్టుకుంటోంది.నిన్నటి వరకు వనం-మనం, మరుగుదొడ్ల సర్వే, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాల్లో ఉపాధ్యాయులతో సహా విద్యార్థులను భాగస్వాములను చేసింది. తాజాగా 5వ విడత జన్మభూమిలో క్రీడల పోటీలు నిర్వహించాలన్న ఆదేశాలు నియోజకవర్గంలోని ఉపాధ్యాయుల గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తున్నాయి.



క్రీడలు ఇలా

జన్మభూమిలో విద్యార్థులతో పాటు ప్రజలను సైతం క్రీడల్లో భాగస్వాములను చేయాలంటూ 705 జీవోను గత 31వతేదీన జారీ చేసింది. దీ నిప్రకారం ఉదయం 6.30నుంచి 9 గంటలు, సాయంత్రం 4.30నుంచి 6గంటల మధ్య ఆటల పోటీలు నిర్వహించాలి. ఇందులో 25ఏళ్లలోపు, 20నుంచి 50ఏళ్లలోపు, 50ఏళ్ల పైబడిన వారిని గ్రూపులుగా విభజించి ఆటలు నిర్వహించాలి.ఇందుకు పీఈటీలు, పీడీలను ఇన్చార్జులుగా నియమించారు. వీరు లేని పాఠశాలల్లో ఉపాధ్యాయులే ఈ బాధ్యతలు చేపట్టాల్సి ఉంది. ఖో-ఖో, కబడ్డీ, తొక్కుడుబిళ్ల, కర్ర-బిళ్ల వంటి గ్రామీణ ఆటలు నిర్వహించాలి.

ఎలా సాధ్యం?

క్రీడల్లో పాల్గొనేందుకు చలికి వణుకుతూ ఉదయం 6.30గంటలకే పాఠశాలకు విద్యార్థులు చేరుకోవడం ఏవిధంగా సాధ్యమో విద్యాశాఖ అధికారులకే తెలియాలి.గ్రామస్తులను చైతన్యపరచి క్రీడల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు, వీఆర్వోలు బాధ్యత వహించాలి.వీరిని చైతన్య పరచి క్రీడల్లో పాల్గొనేలా చేయడం తలకు మించిన భారంగా వాపోతున్నారు. ప్రభుత్వ ప్రచార దాహంకోసం తమను బలిపశువులను చేయడం ఏమేరకు న్యాయమని ప్రశ్నిస్తున్నారు.

నిధులెలా?

క్రీడల నిర్వహణ కోసం ఏ మేరకు నిధులు అందించేది ఇప్పటి వరకు అధికారులు స్పష్టం చేయలేదంటున్నారు.జన్మభూమి నిర్వహణ కోసం జిల్లాకు రూ.1కోటి వంతున కేటాయించారు. దీనిని బట్టి చూస్తే మండలానికి సగటున రూ.2లక్షల నిధులు మంజూరవుతాయి. ఈ కొద్దిపాటి నిధులు కార్యక్రమంలో పాల్గొనే అధికారుల వాహనాల ఖర్చులకే చాలదు.క్రీడల పోటీలకయ్యే వ్యయానికి నిధులు ఎవరిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. దీంతో క్రీడల నిర్వహణ ఏవిధంగా సాధ్యపడుతుందనే అయోమయంలో అయ్యవార్లు కొట్టుమిట్టాడుతున్నారు.

భవిష్యత్ నాశనం



ప్రచారం పిచ్చితో ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను చేతులారా నాశనం చేస్తోంది.ప్రైవేటు స్కూళ్లకు పంపలేని మాలాంటి పేదలు ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపిస్తుంటే ఇలాంటి కార్యక్రమాలతో చదువు అటకెక్కించడం భావ్యం కాదు. – బొర్రా సురేష్, విద్యార్థితండ్రి, లింగాల

నవరత్నాలు పేదలకు వరం

నియోజకవర్గ సమన్వయకర్త డీఎన్నార్



ప్రజాసంకల్పయాత్ర కేక్ కట్ చేస్తున్న డీఎన్నార్, నేతలు

ముదినేపల్లిరూరల్: పేదల సంక్షేమం కోసం వైఎస్సార్ సీపీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాలు వరం లాంటివని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం పార్టీ మండల కన్వీనర్ బడుగు భాస్కరరావు, గ్రామకన్వీనర్ ఈడే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముదినేపల్లి అంబేడ్కర్‌నగర్‌లో రచ్చబండ -పల్లెనిద్ర కార్యక్రమం జరిగింది. డీఎన్నార్ మాట్లాడుతూ టీడీపీ పాలనలో సంక్షేమ పథకాలన్నీ పచ్చచొక్కాల కార్యకర్తలకే దక్కుతున్నాయన్నారు.అర్హులైన పేదలకు అనేకమందికి అన్యాయం జరుగుతోందన్నారు. ఇలాంటి వివక్షను రూపుమాపి పార్టీలకతీతంగా అర్హులందరికీ నవరత్నాలు పథకాలను వైఎస్సార్ సీపీ అమలు చేస్తుందన్నారు.ప్రధానంగా వ్యవసాయం, విద్య, ఆరోగ్య రంగాలకు జగన్ ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు.టీడీపీ నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని విచ్చలవిడిగా అవినీతికి పాలప్డుతున్నారన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిమ్మగడ్డ భిక్షాలు మాట్లాడుతూ రైతులు, మహిళలు, దళితుల సంక్షేమానికి తూట్లు పొడుస్తూ టీడీపీ పాలన సాగిస్తోందన్నారు. పలు సమస్యలపై ప్రజలు డీఎన్నార్‌కు వినతిపత్రాలు ఇవ్వగా వాటికి సంబంధించి పూర్తి సమాచారాన్ని తెలుసుకున్నారు.

50రోజుల పండుగ

పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన ప్రజాసంకల్ప పాదయాత్ర మంగళవారం నాటికి 50వ రోజుకు చేరుకుంది. దీనిని పురస్కరించుకుని డీఎన్నార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఇచ్ఛాపురం వరకు ఇదే విధంగా పాదయాత్ర విజయవంతంగా కొనసాగాలని నేతలు ఆకాంక్షించారు. వివిధ విభాగాల జిల్లా కార్యదర్శులు జాస్తి బాబూ రాజేంద్రప్రసాద్, రేటి గోవింద రాజులు, బేతపూడి వెంకటరమణ, పాతూరి సీతారామాంజనేయులు, మరీదు నాగయ్య, నౌడు సాంబశివరావు, బండి నాగరాజు, గౌస్ బేగ్, వర్రే నాగేంద్ర, మోట్రు ఏసుబాబు, ఏండూరి సుబ్రహ్మణ్యం, షేక్ అల్లాభక్షు, పుట్టి సుబ్రహ్మణ్యం, దాసరి శ్రీనివాసరావు, నర్రా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైభవంగా లక్షతులసి పూజ

ముదినేపల్లిరూరల్: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా రెండోపూరీగా పిలిచే మండలంలోని వడాలి జగన్నాథస్వామి ఆలయంలో మంగళవారంలక్షతులసి పూజ అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో స్వామిని అందంగా అలంకరించి వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ తులసి పూజ నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొన్నారు. కార్యనిర్వహణాధికారి ఎస్.మహేష్, చైర్మన్ వీరమల్లు నరశింహారావు, పాలకవర్గ సభ్యులు పర్యవేక్షణ చేశారు.

ప్రమాదాల నివారణకు సహకరించాలి : సీఐ

కైకలూరు : గ్రామాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు ఆయా గ్రామాల సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కై కలూరు సీఐ రవికుమార్ చెప్పారు. రూరల్ పోలీసుస్టేషన్‌లో జాతీయ రహదారి సమీపంలోని గ్రామాల సర్పంచులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ పామర్రు – దిగమర్రు 165 జాతీయ నంబరు రహదారిపై కైకలూరు పరిధిలోని 2015 నుంచి 2017 వరకు 18 రోడ్డు ప్రమాద కేసుల్లో 18 మంది మరణించారన్నారు. అదే విధంగా 19 కేసుల్లో 41 మంది చేతులు, కాళ్లు కోల్పోయారన్నారు. సర్పంచులు అప్రోచ్ రోడ్లకు స్పీడు బ్రేకర్లు ఏర్పాటు, జాతీయ రహదారి సమీపంలోని లైట్లు, సీసీ కెమారాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాల్లో కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే సర్పంచులు అడ్డుకోవాలని చెప్పారు. కైకలూరు రూరల్, మండవల్లి ఎస్ఐలు సతీష్‌కుమార్, ఏసుబాబు పాల్గొన్నారు.

యాచకులకు అన్నదానం

కైకలూరు : స్థానిక వేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద లోకుమూడిగరువు దత్తాశ్రమం ఆధ్వర్యంలో 150 మంది యాచకులకు మంగళవారం అన్నదానం చేశారు. కైకలూరుకు చెందిన వరదా రామారావు జ్ఞాపకార్థం కుమారుల ఆర్థికసాయంతో అన్నదానం జరిపించారు.

వెండితెర తెలుగు/హిందీ

కైకలూరు
విజయలక్ష్మి : ఎమ్‌సీఏ
మాగంటి : హలో!
ముదినేపల్లి:
పూర్ణిమా థియేటర్ : హలో!



- పేదల సంక్షేమమే ధ్యేయమన్న మంత్రి
- గత జన్మభూమి సమస్యలు పరిష్కరించలేదేమని నిలదీత
- రొయ్యల చెరువులకు అనుమతులెలా ఇచ్చారని దళితుల ఆగ్రహం
- జన్మభూమి కార్యక్రమాలపై వెల్లువెత్తిన అసంతృప్తి

జన్మభూమి సభలు రసాభాస

మండవల్లి : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఐదో విడత జన్మభూమి సభలపై జనం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత జన్మభూమిలో ఇచ్చిన దరఖాస్తులను ఇప్పటి వరకు ఎందుకు పరిష్కరించలేకపోయారని అధికారులను,ప్రజాప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీస్తుండడంతో అయోమయానికి గురవుతున్నారు. దీంతో మంగళవారం జరిగిన సభలు రసాభాసగా ముగిశాయి.

పేదల సంక్షేమానికే : మంత్రి కామినేని

ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గంలోని కైకలూరు,మండవల్లి, కలిదిండి మండలాల్లో జరిగిన 5వ విడత జన్మభూమి–మా ఊరు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. మంత్రి కామినేని చేతుల మీదుగా శ్రీమంతాలు జరిగాయి. పలువురికి వివిధ రకాల ధృవీకరణ పత్రాలు, చంద్రన్న కానుకలను మంత్రి అదించారు. కార్యక్రమాలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

ఉనికిలిలో అధికారుల పలాయనం

ఉనికిలిలో జరిగిన గ్రామసభ రసాభాసగా మారింది. గ్రామ తాగునీటి చెరువు మూడు ఫిల్టర్‌బెడ్లు ఒకేసారి పాడైపోవడంతో గ్రామస్తులు నోడల్‌టీమ్‌పై ధ్వజమెత్తారు. దీంతో అధికారులు గ్రామసభనుంచి వెళ్లిపోయారు. డీసీ వైస్ చైర్మన్ చదలవాడ శేషగిరిరావు మాట్లాడుతూ కాలువగట్లుపై మొక్కలు పెడుతున్నారని కాలువలను ఏవిధంగా తవ్వాలని ప్రశ్నించారు. రోడ్డు పక్కన పెట్టిన మొక్కలు ఎక్కడా బతికిన జాడలు లేవని ఆరోపించారు.


ఉటుకూరులో చెరువుపై నిలదీస్తున్న దళితులు

అధికారులపై దళితుల ఆగ్రహం

ముదినేపల్లిరూరల్ : అనుమతుల్లేకుండా గ్రామాన్ని ఆనుకుని రొయ్యల చెరువు తవ్వినందున ఇక్కట్లు పడుతున్నామంటూ జన్మభూమి గ్రామసభలో దళితులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని వైవాక, ఊటుకూరు, వి.రావిగుంట, వాడవల్లి పంచాయతీ కార్యాలయాల వద్ద జన్మభూమి గ్రామసభలు ఎంపీడీవో కె.మణికుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఊటుకూరు గ్రామసభలో పలువురు దళితులు చెరువు తవ్వకాలపై అధికారులను నిలదీశారు. చెరువులో రొయ్యల సాగు చేసేందుకు ఉప్పు నీటి కోసం బోర్లు వేసే ప్రయత్నాలు ప్రారంభించారని మండల ప్రత్యేకాధికారి ఎండీ యాకూబ్ బాషాకు తెలిపారు. స్పందించిన అధికారి బోర్లు వేయకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు

ఇళ్లస్థల పట్టాలు పంపిణీ

కొచ్చెర్ల(కలిదిండి) : కలిదిండి మండలంలో వివిధ దినపత్రికల్లో పనిచేస్తున్న 8 మంది విలేకరులకు మంత్రి కామినేని శ్రీనివాస్ సభలో ఇళ్లస్థల పట్టాలను పంపిణీ చేశారు. ఇళ్ల నిర్మాణానికి వారికి నిధులు మంజూరు చేయిస్తామన్నారు.

ఆరుతడి పంటకు నీరిప్పించండయ్యా..

మంత్రి ఎదుట రైతుల గగ్గోలు

తామరకొల్లు (కైకలూరు) : మంత్రి.. కామినేని గారు.. ఓట్లు వేసి మిమ్మలను గెలిపించాం.. మా మినుము పంటకు ఒక తడి నీరు అందకపోతే పంట చచ్చిపోతాది.. దయ చేసి పుణ్యం కట్టుకోండయ్యా.. అంటూ తామరకొల్లు రైతులు మంత్రి కామినేని శ్రీనివాస్‌ను వేడుకున్నారు. ఐదో విడత జన్మభూమి – మా ఊరు కార్యక్రమం మొదటి రోజు కై కలూరు మండలం వేమవరప్పాడు, తామరకొల్లు గ్రామాల్లో మంగళవారం జరిగింది. ముఖ్య అతిథి కామినేని ముందుగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ గ్రామాలకు ఎర్ర నీళ్లు వస్తున్నాయంటే అది సీఎం చంద్రబాబు కృషే అన్నారు. పంట దిగుబడులు పెరిగాయన్నారు. పొలవరం నిర్మిస్తే 150 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. అప్పుడు రెండో పంటకు ఖచ్చితంగా నీరిస్తామని తెలిపారు. అలా చెప్పిన కొద్ది సమయానికే రైతులు మినుము పంటకు చుక్క నీరు లేదని చెప్పడంతో మంత్రి ఖంగుతిన్నారు. వెంటనే మంత్రి దేవినేని ఉమాకు ఫోన్ చేశారు. ఆయన స్పందించలేదు. తర్వాత ఇరిగేషన్ అధికారులకు ఫోన్ చేసి రైతులకు ఇప్పుడు నీరు విడుదల చేయకపోతే తీవ్రంగా నష్టపోతారని వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. చేపల చెరువులకు నీటి చౌర్యం జరగకుండా పోలీసు, రెవెన్యూ బందోబస్తు ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


మంత్రి కామినేనిని తమకు సాగునీరు అందించాలని నిలదీస్తున్న రైతులు

జయమంగళ డుమ్మా...

నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఇన్‌చార్జి జయమంగళ వెంకటరమణ మొదటి రోజు జన్మభూమి – మా ఊరు కార్యక్రమాలకు డుమ్మా కొట్టారు. కొంత కాలంగా బీజేపీ, టీడీపీల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతుందనే అరోపణలకు జయమంగళ రాకపోవడం బలాన్ని చేకూర్చుతుంది. ఇటీవల కాలంలో మంత్రి కామినేని పాల్గొనే అనేక కార్యక్రమాలకు జయమంగళ రావడం లేదు.

అడుగడుగునా పోలీసులు

జన్మభూమి కార్యక్రమం అడుగడుగున పోలీసుల పహారాలో సాగింది. మంత్రి కామినేని పాల్గొన్న సభలకు 25 మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. ఎవరైన ప్రశ్నించడానికి ప్రయత్నిస్తే అడ్డుకుంటున్నారు.

నియోజకవర్గంలో అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరుకు ఆదేశించగా.. ముందుగా కలిదిండిలో ఇళ్ల స్థలాల పంపిణీకి కృషి చేసిన తహసీల్దార్ వెన్నెల శ్రీనివాస్‌ను అభినందించారు. త్వరలో ఇతర మండలాల్లో పంపిణీ చేస్తామన్నారు.

వికాస్ విద్యార్థుల ర్యాలీ


ర్యాలీలో పాల్గొన్న ఎస్ఐ చంటిబాబు, పోలీసు సిబ్బంది

మండవల్లి: మండలంలోని లోకుమూడి వికాస్ కళాశాల ప్రిన్సిపాల్ టి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులు, పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ల వాడకం ఆవశ్యకతపై ర్యాలీలో అవగాహన కల్పించారు. ఎస్ఐ ఎన్.చంటిబాబు మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. లేకుంటే కలిగే నష్టాలను వివరించారు. హెల్మెట్ వల్ల కలిగే ప్రయోజనాలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సి.హెచ్.శ్యామ్, ఎకనామిక్స్ లెక్చరర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

- పోటాపోటీగా ఏర్పాటు
- పెరుగుతున్న ప్రమాదాలు
- గుణపాఠం నేర్వని పోలీసుశాఖ
- నెలల తరబడి తొలగించని వైనం
- నిబంధనలు గాలికి

ఫ్లెక్సీలపై మౌనమేల!

కైకలూరు : ప్రమాదాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న ఫ్లెక్సీల తొలగింపులో పోలీసు, పంచాయతీ విభాగాలు విఫలమవుతున్నాయనే విమర్శలొస్తున్నాయి.అధికారుల నిర్లక్ష్య దోరణి వల్ల రాత్రికి రాత్రి వందల సంఖ్యలో ఫ్లెక్సీలు వెలుస్తున్నాయి. జాతీయ రహదారుల వెంబడి వీటిని విద్యుత్ స్తంభాలకు వేలాడదీయడంతో రాత్రి వేళ ఆ ప్రాంతమంతా చీకటి అలుముకుంటుంది.నెలల తరబడి ఫ్లెక్సీలను తొలగించడం లేదు. ఉచిత ప్రచారం కోసం చివరకు బడి, గుడిని చోట నేతలు వదలడం లేదు.

కైకలూరు ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ పుట్టిన రోజు గత ఏడాది డిసెంబరు 3న జరిగింది. వందలాది ఫ్లెక్సీలను అభిమానులు ఏర్పాటు చేశారు. రోడ్లును సగం అక్రమించే సైజు కలిగిన వీటిని ఇప్పటి వరకు తొలగించలేదు. అదే విధంగా తాలూకా సెంటర్‌లో జైలవకుశ సినిమా ఫ్లెక్సీని ఇప్పటి వరకు తొలగించలేదు.


కైకలూరు తాలూకా సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

దీని వల్ల తహసీల్దారు కార్యాలయం వెనుక మహనీయుల విగ్రహాలు కనిపించడం లేదు.ఇదిలా ఉంటే నూతన సంవత్సర, సంక్రాంతి, ఉగాది పండగల పేరుతో నియోజకవర్గంలో వందలాది ఫ్లెక్సీలు పుట్టగొడుగుల్లా వెలిశాయి.

గుణపాఠం నేర్వని పోలీసుశాఖ

గత ఏడాది జనవరిలో కై కలూరు మండలం ఆటపాక, కలిదిండి మండలం కాళ్లపాలెం గ్రామాల్లో హీరో పవన్‌కల్యాణ్, వంగవీటి మోహనరంగా ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చించివేశారు. దీంతో ఓ సామాజికవర్గం ఆందోళన చేసింది. అదే సమయంలో రంగ విగ్రహం కూల్చివేత ఘటన తోడుకావడంతో వివాదం పెద్దదయ్యింది. ఏకంగా డీఐజీ ఈ ఘటనపై విచారణ చేశారు. దీంతో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కామినేని శ్రీనివాస్ పోలీసు, రెవెన్యూ అధికారులకు ఫ్లెక్సీల ఏర్పాటుపై విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. సీఐ రవికుమార్, తహసీల్దారు శ్రీను నాయక్ వివిధ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. పుట్టిన రోజు వేడుక ఫ్లెక్సీలు 3 రోజుల్లో తీసివేయాలని నిర్ణయించారు. అభిమాన హీరోల ఫ్లెక్సీలకు ఆంక్షలు విధించారు. ఫ్లెక్సీలను తయారు చేసే ప్రింటింగ్ ప్రెస్ యజమానులు రికార్డులో వివరాలు, అదే విధంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేసే వ్యక్తి వాటిని ఎప్పుడు తొలగిస్తారో పోలీసులకు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని నిర్ణయించారు. అయితే రాజకీయనాయకుల ఒత్తిడులకు పోలీసులు తలొగ్గడంతో నిబంధనలు గాల్లో కలిసిపోయాయి.


ఎన్నాళ్లయినా తొలగించని ఫ్లెక్సీ

ఫ్లెక్సీల తొలగింపు చేపడతాం



పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పోలీసుల సహకారంతో తొలగిస్తాం. గత ఏడాది కొన్ని ఫ్లెక్సీలను తొలగించాం. మార్పు రాలేదు. ప్రస్తుతం జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో ఉన్నాం. కొద్ది రోజుల్లో సమావేశం నిర్వహించి ఫ్లెక్సీల తొలగింపునకు నిర్ణయం తీసుకుంటాం.

– డి.లక్ష్మీనారాయణ,
పంచాయతీ ఈవో, కైకలూరు.

భవిష్యం

మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.



కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం :** రూ. 300 దర్శనం ఈ నెల 8 నుంచి ఫిబ్రవరి 28 తేది వరకు అందుబాటులో ఉన్నాయి.
- **వసతి గదులు :** ఫిబ్రవరి 15వ తేదీ తరువాత అందుబాటులో ఉన్నాయి.బుక్కింగ్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావలెను.
- **డైరీ :** తిరుమల తిరుపతి దేవస్థానం 2018 డైరీ రూ. 120, క్యాలెండర్ రూ. 90లకు అందుబాటులో కలవు.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం :** (ప్రతిరోజు) మధ్యాహ్నం 1.30గంటలకు – రూ. 200 (ఒకరికి)
- **అష్టదళపాద పద్మారాధన :** ప్రతి మంగళవారం ఉదయం 5.30 గంటలకు – రూ. 1250 (ఒకరికి)
- **సుప్రభాతం :** ప్రతిరోజు ఉదయం 2.30 గంటలకు – రూ. 120 (ఒకరికి)
- **ఊంజల సేవ :** ప్రతిరోజు మధ్యాహ్నం 1.00 గంటకు – రూ. 200 (ఒకరికి)
- **వసంతోత్సవం :** ప్రతిరోజు మధ్యాహ్నం 2.30 గంటలకు – రూ. 300 (ఒకరికి)
- **నిజపాదదర్శనం :**ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – రూ. 200 (ఒకరికి)
- **విశేషపూజ :** ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – రూ. 600 (ఒకరికి)
- **కల్యాణం :** ప్రతిరోజు మధ్యాహ్నం 12గంటలకు – రూ. 1000 (జంటకు)
- తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి.
- దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు.
- ఆర్జిత సేవల టిక్కెట్లు 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు :**ఉదయం 9 నుంచి 1గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 6గంటల వరకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ చాలా ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండి, క్యూలు వెలుపలకు వచ్చాయి.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –	ఖాళీ లేవు
రూ.50 గదులు –	05 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు –	20 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు –	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ –	ఖాళీ లేవు
వసంతోత్సవం –	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం –	ఖాళీ లేవు

ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.30	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	08.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ఎయిరిండియా	12.35	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.20	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

పోలీసు ప్రతిష్ట మరింత పెంచాలి : ఎస్పీ

కోనేరుసెంటర్ (మచిలీపట్నం): జిల్లాలో పోలీసుప్రతిష్ట మరింత పెంచేందుకు అధికారులు కృషి చేయాలని ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. జిల్లాలోని పోలీసు అధికారులు ఎస్పీని కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేయించారు. ఎస్పీ మాట్లాడుతూ ఈ సంవత్సరం పోలీసుశాఖ ప్రతిష్టను మరింత పెంచుతుందని ఆశిస్తున్నామన్నారు. సిబ్బంది తమ సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. అడిషనల్ ఎస్పీ సోమంచి సాయికృష్ణ, ఏఆర్ ఏఎస్పీ కె.శేఖర్, డీఎస్పీ మహబూబ్‌బాషా, ట్రాఫిక్ డీఎస్పీ పి.వెంకటేశ్వర్లు, మహిళా పీఎస్ డీఎస్పీ రామారావు, ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ తిలక్, హరిరాజేంద్రబాబు, ఏఆర్ డీఎస్పీ నారాయణరావు, ఏఓ మూర్తి, ఎస్‌బీ సీఐ ఆకుల రఘు, డీసీఆర్‌బీ సీఐ దుర్గారావు, జిల్లాలోని సీఐలు, ఎస్‌ఐలు హాజరయ్యారు.



కేక్ కట్ చేస్తున్న ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి

వీఐపీ డైరీ

- **కైకలూరు :** ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ కైకలూరు నియోజకవర్గంలో జరిగే జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారు.
- రాష్ట్ర న్యాయ, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం విజయవాడలో ఉంటారు.
- బందరు ఎంపీ కొనకళ్ల నారాయణరావు ఉదయం పోరంకిలో జరిగే జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఢిల్లీ వెళ్తారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ కంకిపాడు, గుడివాడ మండలాల్లో పర్యటిస్తారు.
- కలెక్టర్ లక్ష్మీకాంతం ఉదయం కంకిపాడు మండలం, అనంతరం విజయవాడలో ఉం టారు.
- జాయింట్ కలెక్టర్ కె.విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్–2 పి.బాబూరావు విజయవాడలో ఉంటారు.
- జెడ్పీ సీఈఓ కె.శ్రీదేవి పెదపారుపూడి మండలంలో పర్యటిస్తారు.

–చిలకలపూడి(మచిలీపట్నం)

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీ హోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేస్తారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	: 94, 102, 113
చికెన్ విత్ స్కిన్	: 182
చికెన్ విత్ స్కిన్‌లెస్	: 192

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర -రూ.3.75

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

గుంటూరు / విజయవాడ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	న్యూస్ ఫీచర్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3




హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

- జన్మభూమిలో అడుగడుగునా నిరసనలు
- ప్రశ్నించే వారిని అడ్డుకున్న పోలీసులు
- నూజివీడులో అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు
- అర్ధాంతరంగా సభ నుంచి వెళ్లిపోయిన జాయింట్ కలెక్టర్ విజయ్ కృష్ణన్
- జగ్గయ్యపేటలో నిరసన తెలిపిన వైఎస్సార్ సీపీ నేత ఉదయభాను

మా ఊరు..ఎందుకొచ్చారు?



గుడిమెట్లలో ఎంపీపీ కస్తాల రవిబాబు మాట్లాడుతున్న సమయంలో వారిస్తున్న మంత్రి



నూజివీడులో జన్మభూమి వేదికవద్దకు రానీయకుండా...

సాక్షి, అమరావతి బ్యూరో:

ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన జన్మభూమి–మా ఊరు కార్యక్రమానికి జిల్లాలో ప్రజల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవయ్యాయి. గత జన్మభూమిలో సమస్యలే నేటికీ పరిష్కరించుకుండా మరలా మా ఊళ్లు ఎందుకొచ్చారంటూ అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీశారు. జన్మభూమి కార్యక్రమం ఆసాంతం.. హరికథ, బుర్ర కథలతో సరిపెట్టారు. అధికారులు ప్రచార ఆర్భాటానికే అధిక ప్రాధాన్యం ఇచ్చారు. అర్జిదారుల సమస్యల పరిష్కార విషయానికొచ్చే సరికి చేతులెత్తేశారు. గట్టిగా నిలదీస్తే సమాధానం చెప్పకుండా అర్ధాంతరంగా సభ నుంచి నిష్క్రమించారు. మొత్తంగా కృష్ణా జిల్లాలో పలుచోట్ల అధికారులు.. అర్జిదారుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకోవడంతో మొదటి రోజు జన్మభూమి కార్యక్రమం చాలా నియోజకవర్గాల్లో రసాభాసగా మారింది.

వెనుతిరిగిన అధికారులు..

నూజివీడులో విక్టోరియా టౌన్ హాల్‌లో మంగళవారం పట్టణంలోని 30 వార్డులు కలిపి జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభకు జాయింట్ కలెక్టర్ విజయ్‌కృష్ణన్‌తోపాటు జన్మభూమి ప్రత్యేకాధికారి శారదాదేవి, ఆర్డీవో రంగయ్య తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభం కాగానే స్థానిక ఎమ్మెల్యే మేక ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ.. నాల్గవ విడత జన్మభూమిలో ప్రకటించిన లబ్ధిదారుల జాబితానే మళ్లీ ఈ జన్మభూమిలో ప్రకటించడం వెనుక మతలబు ఏమిటి? అంటే వారికి ఇప్పటి వరకు రేషన్‌కార్డులు ఇవ్వలేదా? ప్రజలను ఇలాగే మోసం చేస్తూ వెళ్తారా? అని ప్రశ్నించారు. అలాగే డ్వాక్రా రుణాల మాఫీ అంశంపైనా అక్కచెల్లెమ్మలను మోసం చేసిన తీరుపై మండిపడ్డారు. మీ ప్రభుత్వం చెబుతున్న రుణమాఫీ అంటే ఇదేనా? అని అధికారులను నిలదీశారు. సరైన సమాధానం చెప్పాకే కార్యక్రమాన్ని నడిపించాలని డిమాండ్ చేయడంతో.. జాయింట్ కలెక్టర్, ప్రత్యేకాధికారి, ఆర్డీవోలు సభ నుంచి అర్ధాంతరంగా వెళ్లిపోయారు. దీంతో సభకు హాజరైన ప్రజలు నిరాశతో వెనుదిరిగారు.

అర్జీదారులకు దక్కని న్యాయం....

జన్మభూమి కార్యక్రమం ద్వారా మేలు జరుగుతుందని ఎంతో ఆశగా వచ్చిన ప్రజలకు నిరాశే ఎదురైంది. తమ సమస్యలు చెప్పుకోవడానికి అధికారులు ఎక్కడా అవకాశం ఇవ్వకపోవడమే కాకుండా.. మొదట ప్రభుత్వ పనితీరు గురించి వివరించే హరికథ, బుర్రకథలను స్క్రీన్‌లపై చూపించడానికి ఎక్కువ సమయాన్ని కేటాయించారు. గొప్పలు చెప్పడానికి అధిక ప్రాధాన్యాత ఇచ్చారు. మధ్యలో ఎవరైనా కలగజేసుకుని మాట్లాడితే.. మొదట వాటిని చూడండంటూ హెచ్చరించడం కనిపించింది. నందిగామ నియోజకవర్గంలోని చంద్రర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామంలో జన్మభూమి సభకు మంత్రి ఉమా మహేశ్వరరావు హాజరవ్వగా.. అక్కడ వైఎస్సార్‌సీపీకి చెందిన స్థానిక ఎంపీపీ కె.రవిబాబుకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. దీంతో ఆయన తన నిరసన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. వీర్లపాడు మండలం గూడెం మాధవవరంలో జన్మభూమి కార్యక్రమం రసాభాసగా మారింది. అక్కడ ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వకపోవడంతో అర్జిదారులు అధికారులను నిలదీశారు. విజయవాడలో భవానీపురం హెచ్‌బీ కాలనీలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే జలీల్‌ఖాన్.. చంద్రబాబు బాగా కష్టపడ్డారని.. అందుకోసం ఆయన కూలీ(వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేసి) ఇవ్వాలని కోరగా.. ప్రజల నుంచి స్పందన కరువైంది. దీంతో ఎమ్మెల్యే కలుగజేసుకుని తేడాలొస్తే కొంపలారిపోతాయని చెప్పడంతో అందరూ నవ్వుకున్నారు.

నిరసనలు.. విమర్శల నడుమ..!

జగ్గయ్యపేటలో ఒకటో వార్డులో జన్మభూమి ప్రత్యేకాధికారి చంద్రమౌళీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. సభ ప్రారంభం కాగానే వైఎస్సార్‌సీపీ నేత ఉదయభాను నల్లజెండాలతో జన్మభూమి కార్యక్రమంలో నిరసన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఇనాం భూముల సమస్యను పరిష్కరించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. తక్షణం సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గుమ్మడిదుర్రులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అధికారిపార్టీ సర్పంచ్ పొన్నా రంగా అధికారపార్టీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్‌పై విమర్శలు ఎక్కుపెట్టడంతో అధికారులు అవాక్కయ్యారు. ఎమ్మెల్సీ దత్తత గ్రామానికే నిధులన్నీ వెళ్తున్నాయని.. మిగిలిన గ్రామాలను పట్టించుకోవడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిల్లకల్‌లో అధికారిపార్టీకి చెందిన సర్పంచ్.. జెడ్పీటీసీ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పెడన పట్టణంలోనూ అధికారపార్టీ.. వైఎస్సార్‌సీపీ నేతల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. గత నాలుగేళ్లుగా ఇళ్ల స్థలాలు కోసం దరఖాస్తు చేసుకున్నా.. ఒక్కరికీ మంజూరు కాలేదని ప్రశ్నించడం గొడవకు దారితీసింది.

పోలీసుల పహారా..!

జిల్లా మొత్తం పోలీసుల పహారా నడుమ జన్మభూమి కార్యక్రమం సాగింది. అధికారులపై, అధికారపార్టీ నేతలపై ఏ ఒక్కరూ నిలదీయకుండా వారు కాపాల కాశారు. ఎవరైనా ప్రశ్నించడానికి ముందుకొస్తే వారిని సభను బయటకు పంపించేయడం అన్నిచోట్లా కనిపించింది. తిరువూరు పట్టణంలో పింఛన్లు రావడం లేదని.. గత జన్మభూమిలో ఇచ్చిన అర్జిలకు పరిష్కారమే చూపలేదని పట్టణ సీపీఎం నేతలు అధికారులను నిలదీశారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ అంశాలపై ప్రశ్నించారు. వారందరినీ పోలీసులు బయటకు పంపేశారు.

విద్యార్థులతో ప్రచారం

అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లి మండలంలో విద్యార్థులతో జన్మభూమి అధికారులు ర్యాలీ చేయించారు. తెలుగుదేశం జెండాతో వారితో ర్యాలీ నిర్వహించడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. వారిచేత చంద్రబాబు పాలన బాగుందంటూ పాట పాడించారు. అదే విధంగా సైకిల్ గుర్తుకు ఓటు వేయాలంటూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దీనిపై పట్టణంలో అన్నివర్గాల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడం గమనార్హం.

బాలల ప్రతిభకు అద్దంపట్టిన నాటిక 'భళాడింగరీ'

విజయవాడ కల్చరల్:



భళా డింగరీ నాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సమితి, మహతి క్రియేషన్స్ సంయుక్తంగా మొగల్రాజపురం సిద్ధార్థ అకాడమీలోని కళావేదికపై ప్రదర్శిస్తున్న సాంఘిక నాటకాలు రెండో రోజుకు చేరుకున్నాయి. తొలినాటికగా కళారాధన శ్రీగురజాడ కాన్సెప్ట్ స్కూల్ బాల బాలికలు ప్రదర్శించిన బాలల నాటిక 'భళా డింగరీ' సందేశాత్మకంగా సాగింది. రచన బి.కమలాకర్, దర్శకత్వం డాక్టర్ జి.రవికృష్ణ. పిల్లలు ఆటపాటలతో కాలం గడిపినా చదువుపట్ల నిర్లక్ష్యం వహించకూడదని, తల్లితండ్రులను మోసం చేయకూడదనే సందేశంతో నాటకం ప్రదర్శించారు. రెండో నాటికగా సంపాదకుడు ఎన్.జగన్నాథ శర్మ రచించిన మూల కథను నాటకీకరణ చేయగా వైఎస్ కృష్ణేశ్వరరావు దర్శకత్వం వహించారు. మూడో నాటికగా గంగోత్రి పెదకాకాని వారి పచ్చ చంద్రుడు నాటిను ప్రదర్శించారు.

తెలుగు నాటక రంగ అభివృద్ధికి కృషి...

తెలుగు నాటక రంగ అభివృద్ధికి నాటక అకాడమీ కృషి చేస్తుందని నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ చెప్పారు. నవ్యాంధ్ర రాజధానికి నాటక అకాడమీ కొత్తగా వచ్చిందని నాటకరంగంలోని అన్నిశాఖలకు సంబంధించిన సమాచారం సేకరిస్తున్నామని పేర్కొన్నారు. తెలుగు నాటకాన్ని పరిషత్‌లే బతికిస్తున్నాయన్నారు. సభకు సుమధుర కళానికేతన్ అధ్యక్షుడు సామంతపూడి నరసరాజు అధ్యక్షత వహించారు. విద్యావేత్త ఎంసీ.దాస్, ఢిల్లీ తెలుగు అకాడమీ కార్యదర్శి ఎన్‌వీఎల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. నాటక రంగ ప్రముఖులు అద్దంకి ప్రసాద్, జీఆర్కే మూర్తి తదితరులను సత్కరించారు.

నేటి కార్యక్రమాలు: నేటితో సాంఘిక నాటకోత్సవాలు ముగుస్తాయి. కుక్కపిల్ల, అనగనగా నాటికలు ప్రదర్శిస్తారు. సీనియర్ రచయిత యండమూరి వీరేంద్రనాథ్, సినీనటులు కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొంటారు.

హైదరాబాద్–కాకినాడ టౌన్ మధ్య ప్రత్యేక రైళ్లు

- పండుగ నేపథ్యంలో విజయవాడ మీదుగా ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ):

పండుగల నేపథ్యంలో హైదరాబాద్ –కాకినాడ టౌన్–హైదరాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడుపనున్నట్టు విజయవాడ రైల్వే డివిజన్ ఇన్‌చార్జ్ పీఆర్వో జేవీ ఆర్కే రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్–కాకినాడ టౌన్ ప్రత్యేక రైలు (07001) జనవరి 9, 11 తేదీల్లో రాత్రి 8.50 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.00 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. కాకినాడ టౌన్–హైదరాబాద్ రైలు (07002) జనవరి 10, 12 తేదీల్లో రాత్రి 7.30కు కాకినాడ టౌన్‌లో బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ ప్రత్యేక రైళ్లు విజయవాడ మీదుగా రాక, పోకలు సాగిస్తాయని రాజశేఖర్ తెలిపారు.

పలు రైళ్లకు అదనపు బోగీలు..

వివిధ ప్రాంతాలకు వెళ్లే పలు రైళ్లకు అదనపు బోగీలు ఏర్పాటు చేస్తున్నట్లు రాజశేఖర్ వెల్లడించారు. నాందేడ్–ముంబై సీఎస్‌టీ ఎక్స్‌ప్రెస్‌కు (17618) ఈ నెల 31వ తేదీ వరకు, ముంబై సీఎస్‌టీ –నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌కు (17617) ఫిబ్రవరి 1వ తేదీ వరకు అదనపు ఏసీ చైర్ కార్ బోగీ ఏర్పాటు చేస్తారు. గుంటూరు–వికారాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు (12747) ఈ నెల 31 వరకు, వికారాబాద్–గుంటూరు ఎక్స్‌ప్రెస్‌కు (12748) ఈ నెల 31 వరకు ఒక అదనపు ఏసీ చైర్ కార్ బోగీ ఏర్పాటు చేస్తారు. హైదరాబాద్–నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌కు (17256) ఈ నెల 31వరకు, నర్సాపూర్–హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు (17255) ఫిబ్రవరి 1వ తేదీ వరకు, హైదరాబాద్–త్రివేంద్రం ఎక్స్‌ప్రెస్‌కు (17230) ఫిబ్రవరి 2వ తేదీ వరకు, త్రివేంద్రం–హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు (17229) జనవరి 5 నుంచి ఫిబ్రవరి 4వ తేదీ వరకు ఒక అదనపు థర్డ్ ఏసీ బోగీ ఏర్పాటు చేయనున్నారు. సికింద్రాబాద్–విజయవాడ రైలుకు (12796/12795) ఈ నెల 31వ తేదీ వరకు, సికింద్రాబాద్–విజయవాడ ప్రత్యేక రైలుకు (07757) ఈ నెల 7, 14, 21, 28వ తేదీల్లో ఒక అదనపు ఏసీ చైర్‌కార్ బోగిని ఏర్పాటు చేయనున్నారు. విజయవాడ–సికింద్రాబాద్ ప్రత్యేక రైలుకు (07758) ఈ నెల 7, 14, 21, 28 తేదీల్లో అదనపు స్లీపర్ క్లాస్ బోగీ, తిరుపతి–సాయినగర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌కు (17417) 9, 16, 23, 30 తేదీల్లో, సాయినగర్–తిరుపతి వీక్లీ ఎక్స్‌ప్రెస్‌కు (17418) 3, 10, 17, 24, 31 తేదీల్లో, తిరుపతి –నాగర్‌సోల్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌కు (07417) 5, 12, 19, 26 తేదీల్లో, నాగర్‌సోల్–తిరుపతి వీక్లీ ఎక్స్‌ప్రెస్‌కు (07418) 6, 13, 20, 27 తేదీల్లో ఒక అదనపు స్లీపర్ క్లాస్ బోగీ చొప్పున ఏర్పాటు చేయనున్నట్టు రాజశేఖర్ వెల్లడించారు.

కృష్ణాజిల్లా | బుధవారం | జనవరి | 3 | 2018 సాక్షి

ప్రకృతి వ్యవసాయంతో మానవాళి రక్షణ

రైతు శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్

ఏఎన్‌యూ:ప్రకృతి వ్యవసాయంతో మానవాళిని, పర్యావరణాన్ని ప్రమాదాల నుంచి రక్షించవచ్చని ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ తెలిపారు. ఏపీ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల్లో భాగంగా మంగళవారం పాలేకర్ పలు అంశాలపై సూచనలిచ్చారు. ప్రస్తుతం ఉన్న వ్యవసాయ పద్ధతులు, ఆధునికత వల్ల వాతావరణంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని చెప్పారు. రసాయన ఎరువులు వాడిన పంటల ఉత్పత్తులు తిన్న మనుషులు, గడ్డి తిన్న పశువులు, జంతువులు కూడా అనేక అనారోగ్యాలకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయన ఎరువులు తయారు చేసే పరిశ్రమలు విషతుల్యమైన, ప్రమాదకరమైన వాయువును విడుదల చేస్తున్నాయని పేర్కొన్నారు. భూతాపం (గ్లోబల్‌వార్మింగ్) వల్ల కిరణాలు పరివర్తనం చెంది ఉష్ణోగ్రతల్లో అనూహ్యమార్పులు వస్తున్నాయన్నారు. ఈ పరిస్థితుల నుంచి బయటపడేందుకు ప్రకృతి వ్యవసాయమే శరణ్యం అన్నారు. భూమి విలువల భూసారంపై ఆధారపడి ఉంటుందని, భూసారం ఎంత ఎక్కువగా ఉంటే అంత ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు.



ప్రసంగిస్తున్న ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్,

ఆవులపేడతో అత్యుత్తమ సంవర్ధకం...

దేశీయ ఆవులపేడ సూక్ష్మజీవుల అత్యుత్తమ సంవర్ధకమని తెలిపారు. పంట అవశేషాలు ఏరూపంలో అందుబాటులో ఉన్న వాటిని తగులబెట్టకుండా ఆచ్ఛాదనం చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ప్రకృతి వ్యవసాయంలో మొక్క పోషణకు, ఎదుగుదలకు కావాల్సిన ఎన్నో పోషకాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. పంట, లేక పండ్ల చెట్ల ఎదుగుదలకు కావాల్సిన అన్ని పోషకాలన్ని హ్యూమస్ (కుళ్ళిపోయిన స్థావరపు గుజ్జు) ఉంటాయని తెలిపారు. మొక్క ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా పోరాడి నిలువగలిగే సామర్థ్యన్ని హ్యూమస్ ఇస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన ఆశ్యకత ఎంతైనా ఉందన్నారు.

మొక్కకు రోగ నిరోధక శక్తిని కలిగించి భూసారాన్ని పెంపొందించడానికి హ్యూమస్ దోహదం చేస్తుందని, రసాయన, సేంద్రీయ వ్యవసాయాన్ని తిరస్కరించారు. కేవలం జెడ్‌బీఎన్‌ఎఫ్ (జీరోబడ్జెట్ స్పిచ్యువల్ ఫార్మింగ్) ద్వారానే మనకు కావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు పొందగలుగుతామన్నారు. వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, జేసీ–2 ముంగా వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు విజయభారతి, తదితరులు పాల్గొన్నారు.

అయ్యో.. తాబేళ్లు !



మచిలీపట్నం: మండలంలోని మంగినపూడి బీచ్ వద్ద ఐదు తాబేళ్లు మృతిచెంది మంగళవారం నిర్జీవంగా దర్శనమిచ్చాయి. ఒకే రోజులో సముద్రం నుంచి అన్ని తాబేళ్లు మృతి చెంది ఒడ్డుకు కొట్టుకురావడం చూపరులను కలచివేసింది. బీచ్ వద్ద ఆహ్లాదంగా గడిపేందుకు వస్తున్న పర్యాటకులు వాటిని చూసి అయ్యో.. అంటూ విచారం వ్యక్తం చేశారు.

–ఫొటోలు, అజీజ్, సాక్షి ఫొటో గ్రాఫర్ మచిలీపట్నం

శివగిరిని సందర్శించిన బౌద్ధ భిక్షువులు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు):శ్రీవాగ్దేవి జ్యోతిర్లింగ క్షేత్రం (శివగిరి)ని మంగళవారం టిబెట్, కర్ణాటకకు చెందిన పది మంది బౌద్ధ భిక్షువులు సందర్శించారు. శివగిరిపై ఉన్న 36 అడుగుల పంచముఖ శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. భారతదేశ యాత్రలో భాగంగా వీరు శివగిరిని సందర్శించినట్లుగా శివగిరి క్షేత్ర వ్యవస్థాపకుడు మల్లిఖార్జునశర్మ తెలిపారు.



శివలింగాన్ని సందర్శిస్తున్న బౌద్ధ భిక్షువులు

కేఎల్‌యూ ఆచార్యునికి పురస్కారం

విజయవాడ:కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ విభాగంలో పని చేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ ఆలీహుస్సేన్ బెస్ట్ కంప్యూటర్ సైన్స్ ఫ్యాకల్టీ అవార్డు సాధించారు. ఈ అవార్డును అసోసియేషన్ ఆఫ్ సైంటిస్ట్స్ డెవలపర్స్ అండ్ ఫ్యాకల్టీస్ గ్లోబల్ సంస్థ గోవాలో గత డిసెంబర్ 30వ తేదీన ప్రదానం చేశారు. ఈ అవార్డుకు దేశ వ్యాప్తంగా 1346 మంది దరఖాస్తు చేసుకోగా 34 మందిని ఎంపిక చేశారు. ఏపీ నుంచి కేవలం ఒకే ఒక్క ఆచార్యునికి అవార్డు లభించింది. ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ సాఫ్ట్‌వేర్‌లో పరిశోధన విభాగంలో వినూత్న సేవలందించి నందుకు గాను ఆయనకు అవార్డు దక్కింది. ఈ సందర్భంగా మంగళవారం కోనేరు లక్ష్మయ్య మేనేజ్‌మెంట్, ఉపాధ్యాయులు మహ్మద్ ఆలీ హుస్సేన్‌కు అభినందనలు తెలిపారు.



మహ్మద్ ఆలీ హుస్సేన్

ఆకట్టుకున్న త్యాగరాజ కృతులు

విజయవాడ కల్చరల్: సంగీత సన్మండలి, ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్తంగా దుర్గాపురంలోని ఘంటసాల సంగీత కళాశాలలో నిర్వహిస్తున్న సద్గురు త్యాగరాజ స్వామి ఆరాధనా ఉత్సవాలు రెండో రోజుకు చేరుకున్నాయి. మంగళవారం అండవిల్లి శారద వీణతో సంగీత కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వడ్లమాని రామమోహన్, ఐశ్వర్య, టి. చిదంబరి, సాయితరణ్, రాగం పూడి అమూల్య, పప్పు సదాశివశాస్త్రి చివుకుల ఉష, అంజనా సుధాకర్ గానం చేసిన త్యాగరాజ కృతులు ఆకట్టుకున్నాయి. సంస్థ కార్యదర్శి మోదుమూడి సుధాకర్ మాట్లాడుతూ 6 వ తేదీ ఉదయం త్యాగరాజస్వామి నగర సంకీర్తన, 7 వ తేదీ పంచరత్న కృతుల గోష్టిగానం ఉంటుందని తెలిపారు. కార్యమంలో సన్మండలి అధ్యక్షుడు పెమ్మరాజు సూర్యారావు, సంస్థ సభ్యులు గండూరి రమా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



త్యాగరాజ కృతులు ఆలపిస్తున్న శ్రీవిద్య

త్రిబుల్ తలాక్ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

ముస్లీం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మునీర్ అహ్మద్

లబ్బీపేట(విజయవాడతూర్పు): భారత రాజ్యాంగానికి, ఇస్లామియా షరియత్‌కు త్రిబుల్ తలాఖ్ బిల్లు విరుద్ధమని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మునీర్ అహ్మద్ తెలిపారు. లబ్బీపేటలోని తన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఆర్టికల్ 25కు వ్యతిరేకమని, సుప్రీంకోర్టు ఇచ్చిన త్రిబుల్ తలాఖ్ తీర్పుకు విరుద్ధంగా ఉందని చెప్పారు. షరియత్ ప్రకారం ఈ బిల్లు ఉందని చెబుతున్న ప్రభుత్వం, బిల్లును రూపొందించే సమయంలో ముస్లిం మేధావులను, విద్యాంసులను, ధార్మిక పండితులను కూడా సంప్రదించకుండా అనాలోచితంగా పార్లమెంటులో ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. రాజ్యాంగ నిపుణుల అభిప్రాయాల ప్రకారం ఆర్టికల్ 14, 15, 25కు కూడా ఈ బిల్లు వ్యతిరేకమన్నారు. ప్రభుత్వం షరియత్‌లో జోక్యం చేసుకోకుండా ఉండాలని, ఈబిల్లును ముందుకు తీసుకెళ్లకుండా వాపసు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యసభలో బుధవారం ప్రవేశ పెట్టనున్న బిల్లుకు ప్రతిపక్షాలు, రాష్ట్రంలోని పార్టీలు వ్యతిరేకించాలని కోరారు.



బర్ధన్ స్ఫూర్తితో భవిష్యత్ ఉద్యమాలు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



ఏబీ బర్ధన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కె.రామకృష్ణ, జల్లి విల్సన్ తదితరులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్):లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణకు కృషిచేసిన దివంగత నేత ఏబీ బర్ధన్ స్ఫూర్తితో భవిష్యత్‌లో ఉద్యమాలు చేస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ తెలిపారు. దాసరి భవన్‌లో సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో ఏబీ బర్ధన్ ద్వితీయ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. తొలుత బర్ధన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బర్ధన్ ఎనలేని సేవలందించారని కొనియాడారు. విద్యార్థి దశలోనే స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారన్నారు. నాగపూర్ శాసనసభ్యుడిగా ఎన్నికై అసెంబ్లీలో పేదల సమస్యలపై అప్పటి ప్రభుత్వాలను నిలదీశారని పేర్కొన్నారు. నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రమంత్రులే అంబేడ్కర్‌ను అవమానిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకికవాదానికి పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. మతోన్మాదశక్తులను తిప్పికొట్టేందుకు వామపక్షాలు, ప్రజాసంఘాలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, ఏఐకేఎస్ ఉపాధ్యక్షుడు రావుల వెంకయ్య, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఓబులేసు, మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి.దుర్గాభవానీ, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.వనజ, తదితరులు పాల్గొన్నారు.

సీవీ సాహిత్యంలో అనేక కోణాలు

సాహితీవేత్త కొత్తపల్లి రవిబాబు

వన్‌టౌన్ :సమకాలీన వ్యవస్థలోని నేడు ప్రజలెదుర్కొంటున్న అనేక సామాజిక రుగ్మతలను సివీ సాహిత్యం ఆవిష్కరిస్తుందని ప్రముఖ సాహితీవేత్త కొత్తపల్లి రవిబాబు తెలిపారు. విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో సివి (చిత్తజల్లు వరహాలరావు) సాహిత్య సమీక్ష మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రవిబాబు మాట్లాడుతూ సివీ తన సాహిత్యంలో భారతదేశ వ్యవస్థలోని అనేక కోణాలను ఆవిష్కరించారని చెప్పారు. ముఖ్యంగా మతమౌఢ్యాన్ని, వామపక్ష ఉద్యమాల అవసరాన్ని ఆయన ప్రత్యంగా తన గ్రంథాల్లో వివరించారని పేర్కొన్నారు. సివీ తన సాహిత్యం ద్వారా సమాజాన్ని జాగృతం చేసేందుకు నిరంతరం శ్రమించారని చెప్పారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆచార్యులు ఆచార్య ఎస్.అంజయ్య మాట్లాడుతూ ఏ సంస్థ సహకారం లేకుండా నాలుగున్నర దశాబ్దాల పాటు సాహిత్యం ద్వారా ఉద్యమాన్ని నడిపిన ఒంటరి పోరాటయోదుడు సివీ అని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రజాశక్తి సాహితీ సంస్థ సంపాదకురాలు ఉషారాణి మాట్లాడుతూ సివీ భౌతిక, హేతువాదే కాకుండా వామపక్ష అభిమాని అన్నారు. సివీ సతీమణి భారతీ మాట్లాడుతూ సివీ వామపక్షాలు అన్ని ఐక్యంగా కొనసాగాలని ఆకాంక్షించారని చెప్పారు. సొసైటీ కార్యదర్శి లక్ష్మయ్య స్వాగతం పలకగా మాజీ అధ్యక్షుడు బెల్లం బాబ్జీ, సివీ తనయుడు ఉదయ్‌భాస్కర్ తదితరులు ప్రసంగించారు.



ప్రసంగిస్తున్న కొత్తపల్లి రవిబాబు

ఆలోచింపజేసే రచనలు అవసరం....

సమాజాన్ని ఆలోచింపజేసే రచనలు మరిన్ని రావాలని ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా రచయిత శ్రీనివాస్ ఊడిగ రచించిన 'ది థింకింగ్ హార్ట్' ఆంగ్ల రచన ఆవిష్కరణ మంగళవారం నిర్వహించారు.

పుస్తకం

మస్తభూషణం

రండి రండి రండి..మీ నేస్తం పిలుస్తోంది. పుస్తక మహోత్సవంటూ బెజవాడ నడిబొడ్డున స్వరాజ్య మైదానంలో విజ్ఞానగని కొలువుదీరింది. చరిత్ర పుటలను దారంగా చేసి సాహిత్య సౌరభాలను మల్లెలుగా కట్టి ఆధ్యాత్మిక పరిమళాలను మాలగా మార్చి పుస్తక ప్రేమికుల మెడలో అందంగా అలంకరిస్తోంది. సాంకేతిక విప్లవంలో పుస్తకాలు బరువైన వేళ.. పిల్లలకు కాస్తంత కమ్మని కథలు చెప్పి కమనీయమైన అనుభూతినిస్తానంటూ అక్కున చేర్చుకుంటోంది. వంటింటి చిట్కాలా..ఇవిగో ఈ పుస్తకంలో ఉన్నాయి చూడు.. సౌందర్యానికి మెరుగులా.. ఇదిగో ఈ పేజీ తిప్పి చూడు అంటూ మగువలను మంత్రముగ్ధులను చేస్తోంది. ఇలా ఒకటి కాదు, రెండు కాదు కొన్ని వేల పుస్తకాలతో కొలువై.. విజ్ఞానానికి నెలవై మహోత్సవంలా సాగిపోతోంది.



రచయితలచే నిర్వహిస్తున్న స్టాల్ **స్టాల్ నం 161**

విజయవాడ కల్చరల్: ఈ స్టాల్‌ను రచయితలే నిర్వహిస్తారు. కృష్ణా జిల్లా రచయితల సంఘం బాధ్యత వహిస్తోంది.. ఎటువంటి లాభాపేక్ష లేకుండా పుస్తకాలు విక్రయిస్తారు. రచయితలు తాము ప్రచురించుకున్న పుస్తకాలను ఇక్కడ విక్రయించుకోవచ్చు. ప్రతి రచయితా తొలుతగా ఐదు ప్రతులు, అటు తరువాత దామాషా పద్ధతిలో విక్రయించుకోవచ్చు. రచయితలు తమ స్వీయ రచనలు మాత్రమే విక్రయించుకోవాల్సి ఉంటుంది. వివరాలకు కార్యదర్శి కృష్ణాజిల్లా రచయితల సంఘం 9440 172 642 సంప్రదించాలి.



సంస్కృత భారతి స్టాల్ **స్టాల్ నం 163**

ఇక్కడ కేవలం సంస్కృత భాషకు సంబంధించిన పుస్తకాలు మాత్రమే లభిస్తాయి. తొలి పాఠాల నుంచి పూర్తిగా సంస్కృతంలో మాట్లాడటం, చదవటం వంటి పుస్తకాలు అమ్ముతారు. నగరానికి చెందిన వారెవరైనా వయసుతో నిమిత్తం లేకుండా సంస్కృతం చదవాలన్నా, మాట్లాడాలన్నా సత్యనారాయణపురం శివరావు వీధిలోని సంస్కృత భారతి కార్యాలయంలో ఉచితంగా శిక్షణనిస్తారు. వివరాలకు డాక్టర్ ఉపద్రష్ట వేంకట రమణమూర్తి 98 484 44 906లో సంప్రదించవచ్చు



గురు విశ్వస్ఫూర్తి స్టాల్ **స్టాల్ నం 189**

దేశంలో స్వామి వివేకానంద వంటి మహనీయులు యువతను మేల్కొల్పారు. విశ్వస్ఫూర్తి యువత కోసం అనేక పుస్తకాలను రచించారు. మానవ విలువలతోకూడిన జీవితం సాగించటం ఎలా అనే అంశాలను వివరించారు. దీంతోపాటు ఆధ్యాత్మిక చింతనతో బతకాలంటూ తన పుస్తకాల ద్వారా చెప్పారు. ఇలాంటి పుస్తకాలు దాదాపు 30కిపైగా బుక్ స్టాల్‌లో ఉన్నాయి.



అన్ని రకాల సాహిత్యం **స్టాల్ నం 117-121**

చాలా కాలం వెనక్కు వెళితే ప్రతి ఇంటిలో గ్రంథాలయం ఉండాలనే సంకల్పంతో కొందరు మహనీయులు ఎమెస్కో సంస్థను స్థాపించారు. 3 రూపాయలకే అపూర్వ సాహిత్యం లభించేది. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తోంది ఎమెస్కో బుక్ హౌస్. ధీరూబాయి అంబానీ, పీవీ నరసింహారావు వంటి విజేతల జీవిత చరిత్రతోపాటు వేదాలు, ఉపనిషత్తులు ఇక్కడ లభిస్తాయి. క్రీడాభిరాం, ఆముక్తమాల్యద, కళా పూర్ణోదయం, శృంగార నైషధంతోపాటు 30కి పైగా ప్రాచీన సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు ఇక్కడ లభిస్తాయి.

చట్టాలు సరే.. అమలేదీ?

- తెలుగు భాష విషయంలో పాలకులను ప్రశ్నించాలి
- శాసనమండలి సభ్యుడు డొక్కా

విజయవాడ కల్చరల్: తెలుగు భాషా వికాసానికి పాలకులు కృషి చేయాలని శాసన మండలి సభ్యుడు డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. మంగళవారం సీవీ.సాహిత్యవేదికపై 'తెలుగు భాషా - వికాసం' అంశంగా సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాణిక్యప్రసాద్ మాట్లాడుతూ చట్టాలు చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. పాలకుల మాటలు నమ్మశక్యంగా ఉండవని, భాషకు సంబంధించి వారిని ప్రశ్నించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నిజానికి బడుగు బలహీన వర్గాలలోనే తెలుగు బతికి ఉందని, తెలుగు భాష గురించి ఉద్యమాలు చేసేవారు తమ సంతాన్ని ఆంగ్లంలోనే మాధ్యమంలోనే చదివిస్తున్నారన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న అమ్మనుడి సంపాదకులు సామల రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రజలు మాట్లాడే భాషలోనే పాలన ఉండాలన్నారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి చేయాలన్నారు. (తెలుగు భాషా వికాసం- జర్నలిజం చేయూత) అంశంగా చోరగుడి జాన్సన్, (తెలుగు భాషా వికాసంలో సాహిత్యం పాత్ర) కథా వార్షిక సంపాదకుడు వాసిరెడ్డి నవీన్, (గ్రంథాలయాల పునరుద్ధరణ-ఆవశ్యకత) రావి శారద, (తెలుగు భాష- శాసన సాహిత్యం) డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, (పాఠ్యాంశాలలో తెలుగు) విద్యావేత్త బండ్ల మాధవరావు తదితరులు ప్రసంగించారు.



ప్రసంగిస్తున్న డొక్కా మాణిక్యవరప్రసాద్, వేదికపై సామల రమేష్‌బాబు, వాసిరెడ్డి నవీన్ తదితరులు

నేడు 'టీన్స్, పిల్లల పెంపకం -ఒక కళ' పుస్తకావిష్కరణ

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రముఖ పిల్లల మానసిక వైద్య నిపుణుడు ఇండ్ల విశాల్‌రెడ్డి, ప్రసిద్ధ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ సంయుక్తంగా రచించిన 'టీన్స్, పిల్లల పెంపకం- ఒక కళ' పుస్తకాన్ని బుధవారం ఆవిష్కరించనున్నారు. స్వరాజ్య మైదానంలో జరుగుతున్న పుస్తక మహోత్సవంలో రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు నవసాహితీ బుక్‌హౌస్ ప్రతినిధి కే రవి తెలిపారు. గౌరవ అతిథిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ బీ ఉదయలక్ష్మి, ప్రముఖ మానసిక వైద్యుడు ఇండ్ల రామసుబ్బారెడ్డి పాల్గొననున్నట్లు వెల్లడించారు. సాయంత్రం 7 గంటలకు జరిగే ఈ పుస్తకావిష్కరణ సభలో పేరెంటింగ్ స్కిల్స్‌పై టాక్‌షో, తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందన్నారు.

పుస్తక మహోత్సవంలో నేడు

- మధ్యాహ్నం 3 గంటలకు 'సాహితీ సృజనలో స్త్రీలు' అంశంపై సదస్సు సీవీ సాహిత్య వేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటలకు తెలుగు భాషా చరిత్ర, శత వసంతాల తెలుగు కథ, మహాభారత చరిత్రం, విశ్వకథా శతకం పుస్తకాల ఆవిష్కరణ సీవీ సాహిత్య వేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 7 గంటలకు 'పిల్లల పెంపకం ఒక కళ' పుస్తక ఆవిష్కరణ సీవీ సాహిత్య వేదికపై నిర్వహిస్తారు.
- సాయంత్రం 8 గంటలకు 'మొఖామి' స్కైబాబా పుస్తకావిష్కరణ కార్యక్రమం సీవీ సాహిత్యీ వేదికపై జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటలకు చిత్రాల ఆధారంగా కథ రచన పోటీ (7 నుంచి 10వ తరగతి వరకూ) అబ్దుల్ కలామ్ ప్రతిభా వేదికపై నిర్వహిస్తారు.

విజయవాడ(వన్‌టౌన్)

కథ చెపుతాను ఊ కొడతారా.

స్టాల్ నెం 84


విజయవాడ కల్చరల్: పిల్లలకు సాహిత్యాన్ని పరిచయం చేసేందుకు రాష్ట్ర గ్రంథాలయ శాఖ ప్రయత్నాలు చేస్తోంది. అందుకు స్వరాజ్యమైదానాన్ని సాధనంగా ఎంచుకుంది. అడిగిన సందర్భాన్ని బట్టి నిర్వాహకులు కథను వినిపిస్తారు. ఇందులో దాదాపు 80కిపైగా అంశాలుంటాయి. కథల గురించి వివరించటం, చదవటం పట్ల ఆసక్తిని కలిగించటం గ్రంథాలయ శాఖ ఉద్దేశం.



కథ చెపుతానూ ఊ.. కొడతారా స్టాల్‌లో కథ వినిపిస్తున్న నిర్వాహకుడు

పుస్తకాల హుండీ

11వ తేదీ దాకా నిర్వహించే పుస్తక మహోత్సవంలో షాప్ నం 84లో పుస్తకాల హుండీ నిర్వహిస్తున్నామని, ఎవరైనా ఇక్కడ తమ వద్ద ఉన్న పుస్తకాలు అందించవచ్చని పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు పీ.పార్వతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిని గ్రంథాలయాలకు అందిస్తామని వెల్లడించారు. రచయితలు, ప్రచురణకర్తలు తమ రచనలను అసిస్టెంట్ రిజిస్ట్రార్ వద్ద రిజిస్టర్ చేసుకోవాలని స్టాల్ సూచించారు. వీటిని పుస్తక మహోత్సవం అనంతరం మంగళగిరిలోని సంస్థ కార్యాలయంలో అందించాలని సూచించారు.





Praja Sankalpa Yaatra

అన్నను చూడాలని..



ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం



బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం



వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత



జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు



వెల్లివిరిసిన ఆనందం..






అవ్వకు ఓదార్పు..



భరోసానిస్తూ..



బ...

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు



అలుపెరు... అడుగ...

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు


అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.



పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..



అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ



సమస్య...

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య ...

"నేను పుట్టు గుడ్డివాడిని. జ... కునేందుకు ఎక్కడి నుంచో జగనన్న... తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూ... సామి గొంతు వింటే సాలనుకున్నా... నాడు. నాతో మాట్లాడినాడు. నా బ... ఇంతకన్నా ఏం కావాలి సామీ.." ... చెందిన దేశయ్య తన సంతోషాన్ని ... తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు... నేత కోసం ఎదురు చూస్తున్నాడు.. ... హన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తు... ఆనందానికి లోనయ్యారు.


..దంపప్పును స్వీకరిస్తూ..


ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు


ధైర్యాన్నిస్తూ..

కష్టాలు తెలుసుకుంటూ..


వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం


జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం



అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు


కాశీరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం


జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

..గని ..లు


అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న

ఆనంద హేల


వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

మమతానురాగం


జగనన్నను కలిసిన అక్కాచెల్లెమ్మలు



ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..


అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ


..లు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

..సంతోషం!

..నాల బాధల్ని తెలుసు.. వస్తా ఉండాడని ..డలేను. కనీసం ఆ .. కానీ అన్న నన్ను తాకి ..గోగులు అడిగినాడు. ..అంటూ వాల్మీకిపురానికి ..వ్యక్తంచేశారు. ఆయన .. పక్కన నిలబడి జన.. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్మో..కుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని



పరిహారం ఇవ్వలేదన్నా

“అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..” అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారిపల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



ఊరి చివరనే పూరిపాకలు

‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.





■Inter/Degree One Sitting Direct 10th, B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. Cont : 8184804474, 9703811166 . [P- 146]

HOME TUITION

■ప్రత్యూష హోం ట్యూషన్స్: రెగ్యులర్, సంక్రాంతి సెలవులకు, (LKG to B.Tech, PG) All Home Tutors కావాలన్నా, ఇవ్వాలన్నా సం౹౹ ✆ 0866-6535749, 9290005677. [B-595839]

MATHS TUITIONS

■Inter : Maths (Jr & Sr) IPE - 45 days గత 10సం౹౹లుగా 150/150 సాధిస్తున్న సంస్థ 10th Class - All subjects, భవానిపురం, H.B.కాలని, పోలీస్‌స్టేషన్‌రోడ్, VJA-12, Venkat✆89778 89984 [B-0219]



FLAT FOR SALE

■విజయవాడ, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. దూరంలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర ✆ 99897 89749 [B-751]

HOUSE FOR SALE

■గన్నవరం ఔటర్‌రింగ్ రోడ్డుకి అతి సమీపంలో గన్నవరం నుండి 8 KM దూరంలో గన్నవరం to గుడివాడ రోడ్డులో వెల్దిపాడులో 700 చ౹౹గ౹౹ స్థలంలో ఇల్లు అమ్మబడును. 45 లక్షలు. ✆ 92916 60918 [B-926633]

PLOT FOR SALE

■మధ్యతరగతివారు అధిక ఆదాయం సంపాదించే అవకాశం. తక్కువపెట్టుబడి, ఎక్కువ భూమి. 22 సెంట్లు, 100 ఎర్ర చందనం చెట్లు (పట్టాదారు పాసుబుక్‌తో) స్పాట్ రిజి౹౹ 8వ సం౹౹ నుండి ఆదాయం 15గ్రా. గోల్డ్ ఫ్రీ.✆ 88018 03689 [B-0215]

■రాజధానికి అతి దగ్గర్లో ఇళ్ళుకు అనుకుని తక్కువ ధరలో ఓపెన్ ప్లాట్లు కలవు. మార్కెటింగ్ మిత్రులు & లేడీ టెలికాలర్స్ కావలెను. సం౹ప: ✆ 99489 78493. [B-0926677]

■నూతన రాజధాని, కంచికచర్ల దగ్గరలో NH-9, బి.టి. రోడ్ ప్రక్కన, AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్, చ౹౹గ౹౹ రూ. 1900/-, 2900/-,4500/-,6500. ✆ 93906 65999 [B-746]

■విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్ రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు, చ౹౹గ౹౹ రూ. 4900/-, 7900/- మీ సొంతం. ✆ 99486 43388 [B-748]

■VJA-HYD హైవే చిల్లకల్లు జంక్షన్ నుండి 3 Km తిరుమలగిరి నందు ఇళ్ళ మధ్య BT రోడ్ ఫేస్ తిరుమల గార్డెన్ నందు గజం కేవలం 2300/- మాత్రమే. Ph: 9392785678, 9394085188 [G-676394]

TO-LET

■VJA,సింగ్‌నగర్,ఇందిరానాయక్, మహాలక్ష్మీ టవర్స్‌లో 3 B/R ఫ్లాట్స్, 101,202అద్దెకు కలవు. తూర్పు ఫేస్ 224 చ.గ. (24x84) స్థలం అమ్మకానికలదు. ✆ 99666 42425, 80083 63966 [B-2541]

TO-LET COMMERCIAL

■VJA గవర్నర్‌పేట, కాంగ్రెస్ ఆఫీసురోడ్డులో మారుతీ స్వీట్‌షాప్స్ షాపుపైన 1350 చ౹౹అ౹౹ (సెకండ్ ఫ్లోర్) లిఫ్ట్. సెల్లార్ పార్కింగ్‌తో ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 98481 59454 [B-861]

ARCHITECH/ENGINEERS

■ఆన్‌లైన్ బిల్డింగ్ ప్లాను & అప్రూవల్స్ కార్పొరేషన్/CRDAపరిధిలో ఆన్‌లైన్అప్రూవల్ చేయబడును. వాస్తు చూడబడును. Ln.N. సుధాకర్, Govt. ఆథరైజ్డ్ టెక్నికల్ పర్సన్ ✆ 93973 41745 [B-830]

WANTED LANDS

■స్థలములు కావలెను. Wanted Lands సం౹ప౹౹ 7060155247, 8449459755 [G-607]



BUSINESS OFFER



■Golden Opportunity for Investment. Double Your Amount in 6 to 9 Months. Land Security & Agreement. 100% Safe & Secure Investment 9396773456 [G-676395]

GOLD FINANCE



■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్న వి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. 100% Genuine క్రెడిట్ కార్డ్, బజాజ్ కార్డ్‌పై క్యాష్ ఇవ్వబడును.✆ 96039 41444 [B-878]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బంగారం బ్యాంకులలో & ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి కొనబడును. సంప్రదించండి. ✆ 99487 05090, 9160555654. [B-699561]

■బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) సంప్ర౹౹ ✆ 95813 29448. [B-699562]

■బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జెస్. సంప్ర: 8790624566 [C-884000]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్టుకూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

■సాయి గోల్డ్ ఫైనాన్స్-బంగారం బ్యాంకులలో మరియు ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 81868 32028, 95536 53719 [O-617578]

MOSQUITO SCREENS

■దోమలుఉన్నాయా? ఇంపోర్టెడ్ మస్కిటో డోర్స్ & సిస్టమ్స్. జర్మన్‌బ్రాండ్ క్యాష్, చిమ్నీస్ & హాబ్స్, కిచెన్ ఎస్సెస్సరీస్. స్మార్ట్ కిచెన్ 'n' ఇంటీరియర్స్,M.G. రోడ్, VJA ✆ 90630 10101 [B-834]

AYURVEDA



■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్థంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గుళికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

WEIGHT LOSS

■5వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [H-15092]

BEAUTY COURSE



■సంక్రాంతిసందర్భంగా వారంరోజుల్లో బేసిక్ బ్యూటీకోర్సు నేర్పించి సర్టిఫికెట్ ఇవ్వబడును. అడ్వాన్స్, బ్రైడల్, ఆరోమా పూర్తి డిప్లొమా కోర్సులలో 50% ఫీజు తగ్గింపు (స్త్రీలకు మాత్రమే) ✆ 79898 94579 [B-455]

లీజుకు కావలెను

■Ten Tyres Rockbody 2014-17 Tippers-6, 6 Units 2016-17 Model-5 Tippers Earthwork కి, 200 మిషన్లు లీజుకి కావలెను. సెల్ : 96427 71999, 82971 39999. [R-154]



■పర్సనల్ లోన్స్, హోమ్ లోన్స్, బిజినెస్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & DSA's కావలెను. Qly: 8th & above. Age; No Bar. ✆ 8142222909. [B-595842]

■ప్రముఖ International Company (MNC) నందు అవకాశాలు కలవు. Qly: Inter, Degree, B.Tech, PG, B.pharamcy. Cont: ✆ 9848473647, 8790214804. [B-595844]

■విజయవాడలో ప్రముఖ ఫ్లెక్సీ ప్రింటింగ్ నందు అనుభవంగల ఫోటోషాప్ డిజైనర్స్, ఫ్లెక్సీ పేస్టింగ్ వర్కర్స్, కంప్యూటర్ Excel ఆపరేటర్స్ కావలెను. మంచి జీతం. ✆ 96662 00448, 9951888817. [B-0886545]

■కొటక్ బ్యాంక్ అనుబంధ సంస్థలో పని చేయుటకు M/F కావలెను. రిటైర్డ్, VRS & NRI, CA's, బిజినెస్ పర్సన్స్, రియల్‌ఎస్టేట్ ఏజెంట్స్, హౌస్‌వైఫ్స్ Q: SSC, Inter, Degree, Age: 30-65Yrs ✆ 8317595259. [B-866817]

■Autocad 2yrs Exp. Diploma / B.Tech, Civil 2 Yrs Exp. Degree B.Com 1yrs Exp. Send CVS with Photos. Mail ID: sschyd2@gmail.com ✆ 6281806127. [B-595843]

■అకౌంటెంట్ : ప్రముఖసెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు Tally, PF, ESI, GST అనుభవం గల అకౌంటెంట్ కావలెను. ✆ 0866-2554984, 80080 22446 [B-453]

■ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు విజయవాడ సిటీ, గుడివాడలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. డ్యూటీ: 8గం, 12 గం౹౹, మంచి జీతం. ✆ 9908126674, 9553923458. [B-699509]

■విజయవాడ బందరు రోడ్డు మరియు బ్యాంక్ కాలనీ దగ్గర్లో ఆఫీసుల యందు 8 గం౹౹ డ్యూటీ చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. సంప్ర: ✆ 95333 48491. [B-595835]

■ప్రముఖ ఆటోమొబైల్ షాపులో పనిచేయుటకు సేల్స్‌మెన్స్, హెల్పర్స్, గోడౌన్ స్టాఫ్ కావలెను. మనోజ్ ఆటో మొబైల్స్, గవర్నరుపేట, విజయవాడ. ✆ 9000778748, 9502814024 [B-699564]

■ఆర్గానిక్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్‌లు మరియు మండలాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. స్త్రీలకు ప్రాధాన్యం కలదు. సం : 9299993589, 9247718347 [B-579400]

■Wanted Part Time Female Teachers Social, Telugu & Hindi for High School at Machavaram Down, Eluru Road, Vijayawada. ✆ 83309 76318, 85001 76318 [B-827]

■ఉచిత శిక్షణ మరియు ఉపాధి కేంద్రం. MEPMA ఆధ్వర్యంలో Tally, MS Office, Typing & Personality Develpement కోర్సులలో ఉచిత శిక్షణ. KBN కాలేజ్ ఎదుట, VJA-1. ✆ 9182934370, 7331123828. [B-0886527]

■APSRTCలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిపై పనిచేయుటకు ITI చేసిన అభ్యర్థులు మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. సంప్ర. ✆ 95812 34864, 83281 37987 [B-822]

■గ్రామీణప్రాంతములోనివసించే యువతీ/యువకులకు ఉపాధితోకూడిన శిక్షణ తరగతులు ప్రారంభమైనవి.భోజనం&హాస్టల్‌వసతితోEdujobs academy pvt. ltd 9493920917, 7989581807 [G-676390]

■మీ జిల్లాల్లోని ప్ర౹౹ ప్రై౹౹ LTD కం౹౹కు సూపర్వైజర్స్, ప్యాకర్స్, ITI ఆల్‌ట్రేడ్స్ ఇన్‌చార్జెస్, ఆపరేటర్స్ కావలెను. జీతం : 13,500/- ఆపైన + O.T కలదు. బో౹౹ 2 వేలు. రూం+భో౹౹ ఫ్రీ. Ph : 96760 28517. [V- 301]

■Benz Circle, Trend Set Mall,2nd Floor గల Mantrini Fashion నందు Sales girlsగా పనిచేయుటకు inter-degree చదివిన అభ్యర్థులు కావలెను, టైం: 9am-9pm. జీతం: 7000–8000 +overtime. 9581054054 [G-676335]

■విజయవాడ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్, సూపర్‌వైజర్స్ కావలెను. సంప్రదించండి. 88866 77139, 79933 86338 [G-676336]

■డిగ్రీ చదివి అనుభవం గల / ఫ్రెషర్స్ సేల్స్ రిప్స్ కావలెను. జీతం + TA + DA మరియు ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. టూ వీలర్ తప్పనిసరి. సంప్ర: ✆ 92464 87091. [B-0926926]

■ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను Qly: ITI, 10th Pass/Fail, Age: 18-30, హౌస్‌వైరింగ్, రీవైండ్ అనుభవం గల వారికి ప్రాధాన్యత. ✆ 83329 45498 [B-926661]

■వెన్నెల షైన్‌వేర్ (బట్టలషాపు) నందు పని చేయుటకు 10th అర్హత గల సేల్స్ గర్ల్స్ కావలెను. Opp. R.R. జాయింట్స్, జమ్మిచెట్టు దగ్గర, మొ౹౹పురం. VJA ✆ 0866-6646667, 77300 21043 [B-429]

■Gunturలో Master Minds Hostels నందు పనిచేయుటకు Male Hostel Incharges మరియు Asst. Hostel Incharges కావలెను. Salary మరియు Food and Accomidation కల్పించబడును. Master Minds, 3/11, Brodipata,Guntur. Cell: 89784 80429 [G-1010]

■Vijayawadaలో Master Minds విద్యాసంస్థ నందు పనిచేయుటకు Male Marketing Executives కావలెను. Working Period Jan-18 to June 2018. Qualification: Inter/ Degree. Two Wheelar Must. Salary: 10000/- to 12000/-+ Petrol Allowance ఇవ్వబడును. సంప్రదించండి. Cell: 89781 80842 [G-1017]

■మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాలుగు రెవెన్యూ మండలాలుగా విజయవాడ

అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ సెంట్రల్): విజయవాడ రెవెన్యూ మండలాలను విభజిస్తారని కొంత కాలంగా జరుగుతున్న ప్రచారాన్ని నిజం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వులు విడుదల చేసింది. ఇప్పటి వరకూ మూడు రెవెన్యూ మండలాలుగా ఉన్న విజయవాడ అర్బన్ ప్రాంతాన్ని నాలుగు మండలాలుగా విభజిస్తూ నిర్ణయం తీసుకుంది. ఏపీ డిస్ట్రిక్ట్స్ (ఫార్మేషన్) నిబంధనల్లోని యాక్ట్ 1974, యాక్ట్ 1984 కింద పరిపాల, అభివృద్ధి పరంగా విజయవాడను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈ విభజన చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది. కొత్త సంవత్సరం నుంచి విజయవాడ ప్రాంతం నాలుగు మండలాలుగా అవతరించింది. విజయవాడ తూర్పు మండలం పరిధిలో మొగల్రాజపురం, గుణదల, పటమట, సెంట్రల్‌లో విజయవాడ ప్రధాన నగర ప్రాంతంలో కొంత భాగం, ఉత్తర మండలం పరిధిలో ముత్యాలంపాడు, పాయకాపురం, మాచవరం, విజయవాడ గ్రామ ప్రాంతం, పశ్చిమ మండలం పరి ధిలో భవానీపురం, విద్యాధరపురం, విజయవాడ ప్రధాన నగరంలో కొంత భాగం ఉంటాయి.

కృష్ణా యూనివర్సిటీ పరీక్షల షెడ్యూల్ జారీ

మధురానగర్ (విజయవాడ సెంట్రల్): కృష్ణా యూనివర్సిటీలో 2012–13 విద్యా సంవత్సరంలో డిగ్రీలో చేరి, సంవత్సరాంతపు పరీక్షల విధానంలో ఇప్పటికీ సబ్జెక్టులు మిగిలిన విద్యార్థుల కోసం పరీక్షల నిర్వహణకు యూనివర్సిటీ షెడ్యూల్‌ను విడుదల చేసిందని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెలగా జోషి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ ఈ నెల 9వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 27వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించొచ్చని, 29 లోపు అపరాధ రుసుం రూ.200తో చెల్లించే అవకాశం ఉందని వివరించారు.

5 నుంచి అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞం

విజయవాడ కల్చరల్: అఖిల భారత విశ్వగాయత్రి పరివార్, శాంతికుంజ్ (హరిద్వార్) ఆధ్వర్యంలో ఈ నెల ఐదు నుంచి ఎనిమిదో తేదీ వరకు గుంటూరు జిల్లా, మంగళగిరి ఎన్ఆర్ఐ వైద్య కళాశాల ఆవరణలో అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞం జరుగుతుందని కార్యక్రమ సౌత్ కన్వీనర్ బీసీహెచ్.సుబ్బారావు తెలిపారు. హోటల్ ఐలాపురంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 501 కుండలాలతో కూడిన యాగశాలలో అశ్వమేధ యాగం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు ఉచితంగా పాల్గొనవచ్చని సూచించారు.

మారథాన్ రన్‌ను జయప్రదం చేయాలి

పోలీసు కమిషనర్ గౌతం సవాంగ్



మాట్లాడుతున్న నగర పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్

విజయవాడ: ఈనెల 7వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న అమరావతి మారథాన్ రన్‌లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నగర పోలీసు కమిషనర్ డి.గౌతం సవాంగ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన కమిషనరేట్‌లో మారథాన్ రన్ టీషర్టులను ఆవిష్కరించారు. విలేకరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ డీప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడలో మూడోసారి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు రన్ తోడ్పడుతుందన్నారు. 7వ తేదీ ఉదయం 6గంటలకు ఇందిరాగాంధీ స్టేడియంలో ఈ పరుగు ప్రారంభమవుతుందని చెప్పారు. విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంత ప్రజలు సుమారు 7వేల మంది వరకు ఈ పరుగులో పాల్గొంటారని వివరించారు. 21కె, 10కె, 5కె మూడు తరగతులుగా మారథాన్‌ను విభజించినట్లు తెలిపారు. 21కె (హాఫ్ మారథాన్ రన్) ఇందిరాగాంధీ స్టేడియం నుంచి కంట్రోల్ రూం, బ్యారేజ్, సీఎం నివాసం, మంతెన సత్యనారాయణరాజు ఇంటివరకు వెళ్లి వెనక్కి వస్తారని తెలిపారు. 10కె రన్ స్టేడియం నుంచి ప్రకాశం బ్యారేజ్‌వరకు వెళ్లి అక్కడి నుంచి వెనక్కి వస్తారని పేర్కొన్నారు. 5కె ఫన్ రన్ స్టేడియం నుంచి పోలీసు కంట్రోల్ రూం వరకు సాగి వెనక్కి వస్తుందని సీపీ తెలిపారు. ఇందుకు సంబంధించి నగరంలో పోలీసు శాఖతో మున్సిపల్ కార్పొరేషన్, స్పోర్ట్స్ అథారిటీ, టూరిజం డిపార్టుమెంటులు సంయుక్తంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమానికి తమ సహకారాన్ని అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, పౌరులు పాల్గొనాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ రన్‌ను లాంఛనంగా ప్రారంభిస్తారని సీపీ చెప్పారు. రన్ నిర్వాహక డైరెక్టర్ నన్నపనేని మురళీ మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం విజయవాడలో రన్ అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరుగుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రన్‌లో పాల్గొనదలచిన వారు తమ పేర్లను ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ www.amaravatimarathon.run ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు. ఆఫ్‌లైన్‌లో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో పేర్లు నమోదు చేసుకుంటారని తెలిపారు. ఎంట్రీఫీజుగా రూ.100, రూ.200గా నిర్ణయించామన్నారు. ముంబయి, ఢిల్లీ, హైదరాబాద్ నగరాల్లో జరుగుతున్న తరహాలో మారథాన్ రన్ ఇక్కడ నిర్వహిస్తున్నామని చెప్పారు.

పీఆర్‌టీయూ డైరీ ఆవిష్కరించిన సీఎం


డైరీని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్(పీఆర్‌టీయూ) రాష్ట్రశాఖ నూతన సంవత్సర (2018) డైరీని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సచివాలయంలోని తన చాంబర్‌లోఆవిష్కరించారు. పీఆర్‌టీయూ రాష్ట్ర, జిల్లా నాయకులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం నారాయణరావు, కార్యదర్శి కె శ్రీనివాసరాజు, ఏపీ ఎన్‌జీఓ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌బాబు, పీఆర్‌టీయూ రాష్ట్ర సేవాదళ్ కన్వీనర్ డి.శ్రీను, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

బీఎస్‌ఎన్‌ఎల్ ల్యాండ్‌లైన్ ఫ్రీకాలింగ్ సమయాలలో మార్పులు

మధురానగర్(విజయవాడ సెంట్రల్): బీఎస్‌ఎన్‌ఎల్ ల్యాండ్‌లైన్ నుంచి ఫ్రీకాలింగ్ సమయాలను మార్పు చేసినట్లు బీఎస్‌ఎన్‌ఎల్ సబ్ డివిజనల్ ఇంజినీరు కెజికె.బెనర్జీ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 1వ తేదీ నుంచి రాత్రి పూట ల్యాండ్‌లైన్ ఫ్రీకాలింగ్ రాత్రి 10.30 నుంచి ఉదయం 6 గంటలకు చేసుకోవచ్చన్నారు. గతంలో రాత్రి 9గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు ఫ్రీకాలింగ్ సదుపాయం ఉండేదని ఇప్పుడు మార్పులు చేశారన్నారు. ఆదివారం ఫ్రీ కాలింగ్‌లో మాత్రం ఎటువంటి మార్పులు లేవన్నారు. వినియోగదారులు ఈ మార్పులు గమనించాల్సిందిగా ఆయన కోరారు.

సబ్, సెంట్రల్ జోన్ ఆటల పోటీలు వాయిదా

నూజివీడు : జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న సబ్ జోన్, కైకలూరులో నిర్వహించాలిన్న బాలుర సెంట్రల్ జోన్ ఆటలపోటీలను వాయిదా వేసినట్లు వ్యాయామోపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శి వాకా నాగరాజు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న 10 సబ్‌జోన్‌లకు సంబంధించి వాటి పరిధిలో ఈనెల 4నుంచి 6వ తేదీ వరకు సబ్‌జోన్ ఆటలపోటీలను, 8, 9, 10 తేదీల్లో కై కలూరులో నిర్వహించనున్న బాలుర సెంట్రల్‌జోన్ ఆటల పోటీలను నిర్వహించడానికి సర్వం సిద్ధం చేశామన్నారు. జన్మభూమిలో గ్రామాల్లో పిల్లలకు ఆటలపోటీలు నిర్వహించేందుకు పీఈటీలకు డ్యూటీలు వేయడంతో సబ్‌జోన్, సెంట్రల్‌జోన్ ఆటల పోటీల నిర్వహణకు పీఈటీల కొరత నెలకొందని, దీంతో పోటీలు వాయిదా వేశామన్నారు. సంక్రాంతి తర్వాత పోటీలు నిర్వహిస్తామని, అయితే ఎప్పుడు నిర్వహించేది డీఈవో నిర్ణయిస్తారని తెలిపారు.

రేపు జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

సాక్షి,విజయవాడ: ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం కృష్ణాజిల్లా శాఖకు నూతన కార్యవర్గం ఎన్నిక ఈనెల 5వ తేదీ శుక్రవారం ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరుగుతుందని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కళ్లేపల్లి మధుసూదనరాజు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని గ్రంథాలయాల్లో పనిచేసే రెగ్యులర్ ఉద్యోగులు ఎన్నికల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ఎన్నికల అధికారిగా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రేపాక వెంకటరాము వ్యవహరిస్తారని తెలిపారు. ఫలితాలు అదేరోజు మధ్యాహ్నం ప్రకటిస్తామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఆయన కోరారు.

ఠాగూర్ లైబ్రరీకి మధుసూదనరాజు

ఠాగూర్ మెమోరియల్ గ్రంథాలయం రిఫరెన్స్ గ్రంథాలయ అధికారిగా కళ్లేపల్లి మధుసూదనరాజు నియమితులయ్యారు. కంకిపాడు శాఖా గ్రంథాలయం నుంచి ఠాగూర్ గ్రంథాలయానికి ఆయన బదిలీపై వచ్చారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానం


రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ధనలక్ష్మి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కేంద్ర, రాష్ట్రప్రభుత్వ పథకాల్లో పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని కోరుతూ కేంద్రకార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 23న జరపతలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానించింది. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఏపీ స్కీం వర్కర్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రాల్లో జరిగే ప్రదర్శన, ధర్నాల్లో స్కీం వర్కర్లంతా పాల్గొనాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఏపీ వాలంటరీ హెల్త్ వర్కర్స్‌యూనియన్ నాయకులు కె.ధనలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక విధానాల వల్ల సంక్షేమ పథకాలన్నీ నిర్వీర్యమైపోతున్నాయన్నారు. సంక్షేమ పథకాలకు పెద్దఎత్తున నిధులు కోతపెడుతున్నారన్నారు. వివిధ పథకాల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. దశాబ్దాలుగా పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించడం లేదన్నారు. వారికి కనీస వేతనాలు, పీఎఫ్, పెన్షన్, ఆరోగ్య సౌకర్యాలతో కూడిన సామాజిక భద్రత కల్పించకుండా ప్రభుత్వాలు తప్పించుకుంటున్నాయన్నారు. ప్రభుత్వ పథకాలన్నింటిని కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంధ సంస్థలకు అప్పగించి చేతులు దులుపుకుంటున్నారన్నారు. వేలాది మంది కార్మికులను తొలగించి వారి ఉపాధిని దెబ్బతీశారన్నారు. ఒక్క ఉపాధి హామీ పథకంలోనే 13వేల మంది కార్మికులను తొలగించారన్నారు. ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సుబ్బరావమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లు కుదించడం, గ్రామపంచాయతీలకు అప్పగించడం ద్వారా ప్రభుత్వం ఐసీడీఎస్‌ను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందన్నారు. సమావేశంలో జేఏసీ నాయకులు ఏవీ నాగేశ్వరరావు, ఎల్.శాంతి(ఆశావర్కర్స్ యూనియన్), జే లలిత (అంగన్‌వాడీ వర్కర్స్), డి.రమాదేవి (మధ్యాహ్న భోజనపథకం), కె.ఉమామహేశ్వరరావు (సీఐటీయూ), ముజఫర్ అహ్మద్ (హెల్త్‌వర్కర్స్), కె.శైలజ (శ్రామికమహిళా), వి ప్రియదర్శిని (ఏఐటీయూసీ) తదితరులు పాల్గొన్నారు.

2,843 టిక్కీల మిర్చి కొనుగోలు

నందిగామ : స్థానిక ఏఎంసీ ఆవరణలో ఏర్పాటుచేసిన మిర్చి కొనుగోలు కేంద్రానికి వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు మంగళవారం 3,450 టిక్కీలు అమ్మకానికి తీసుకు రాగా 2,843 టిక్కీలను వ్యాపారులు కొనుగోలు చేశారు. అత్యధిక ధర రూ.8,800 పలుకగా, అత్యల్ప ధర రూ.4 వేలు పలికింది. మొత్తం 45 మంది రైతులు మిర్చిని తీసుకురాగా వారిలో 37 మందికి చెందిన మిర్చిని వ్యాపారులు కొనుగోలు చేశారు. కొనుగోళ్ల కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన 16 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

4న కృత్రిమ అవయవాల ఉచిత శిబిరం

నూజివీడు : ఓఎన్‌జీసీ, గ్రీన్ టెక్ న్యూఢిల్లీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 4న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో వికలాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలను అందించేందుకు శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ జిల్లా ఏడీ ఏవీడీ నారాయణరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాళ్లు, చేతులు పోగొట్టుకున్న వారు వికలాంగ సర్టిఫికెట్, ఆధార్, రేషన్‌కార్డులతోపాటు రెండు ఫొటోలను తీసుకుని రావాలన్నారు. అదేరోజు అంధుల లిపి ప్రధాత లూయిబ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అంధ విభిన్న ప్రతిభావంతుల కోసం పనిచేస్తున్న అసోసియేషన్లు, స్వచ్ఛందసంస్థలు, అంధ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తిచేశారు.

అంతర్ జిల్లా ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం



మాట్లాడుతున్న కళాశాల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ కె.తిమ్మారెడ్డి

మైలవరం: మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి స్టేడియంలో అంతర్ జిల్లా బాలుర ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు మంగళవారం కళాశాల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ కె.తిమ్మారెడ్డి ప్రారంభించారు. తిమ్మారెడ్డి మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వకంగా జరగాలని, క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల వ్యక్తుల మధ్య స్నేహసంబంధాలు పెరుగుతాయన్నారు. క్రీడాకారులు తమ క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకుని దేశ, విదేశాల్లో జిల్లా, రాష్ట్ర ఔన్నత్యాన్ని చాటాలన్నారు. 3వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ బాలుర పోటీలు మైలవరంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర విభజన తరువాత 13 జిల్లాల నుంచి 250మంది క్రీడాకారులు, 50 మంది క్రీడా విభాగం అధికారులు పాల్గొన్నారు. క్రీడాకారులు, అధికారులకు ఉచిత భోజన వసతులు కల్పించారు. పోటీలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి టీమ్‌ను తయారు చేస్తామని, జనవరి రెండో వారంలో బెంగళూరులో జరిగే సౌత్ జోన్ సంతోష్ ట్రోఫీ పోటీలలో రాష్ట్ర టీమ్ సభ్యులు పాల్గొంటారని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సుధాకరరెడ్డి, జిల్లా ఫుట్‌బాల్ కోచ్ రియాజుద్దీన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

9న జిల్లాస్థాయి కూచిపూడి నాట్యపోటీలు

కూచిపూడి(పామర్రు): కృష్ణా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదిన జిల్లాస్థాయి కూచిపూడి నాట్య పోటీలను నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య వై.కె.సుందర కృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కూచిపూడి గ్రామంలోని పద్మభూషణ్ వెంపటి చినసత్యం ఆవరణలో కూచిపూడి క్యాంపస్ కాలేజిలో జరిగే ఈ పోటీలు జూనియర్ విభాగంలో 13నుంచి 16 సంవత్సరాల మధ్యగల కళాకారులు, సీనియర్ విభాగంలో 17 నుంచి 22 సంవత్సరాల మధ్య కళాకారులు పాల్గొనాలని తెలిపారు. పోటీలకు సంబంధించిన వివరాల కోసం కో–ఆర్డినేటర్ పసుమర్తి కేశవప్రసాద్(9949618846) సంప్రదించాల్సిందిగా సూచించారు.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల

సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\lfloor B = \lfloor B$ (ఉమ్మడి కోణం)

$\lfloor BQP = \lfloor BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

$\Delta PQB \sim \Delta CDB$ అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

$\Delta PQD \sim \Delta ABD$

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= 4x–3, AE=8x–7, BD= 3x–1, CE= 5x–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో

$\angle B = 90^0$ అయితే..


$(AC)^2 = (AB)^2 + (BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

$\therefore$ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.





జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$


$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

($\because$ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2=AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

$\therefore$ AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీసిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. ($\because 13^2 = 5^2 +12^2$)



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ., AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.



ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు

$=\frac{1}{2}\times BC\times AC = \frac{1}{2}\times 5\times 12 = 30cm^2$

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు

$=\frac{1}{2}\times AB\times CD = \frac{1}{2}\times 13\times p$


$\Rightarrow \frac{1}{2}\times 13\times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి


i) pc= ab,

ii) $\frac{1}{p^2}=\frac{1}{a^2}+\frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్యగతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\lfloor B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. 2√a సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty, Hyderabad



AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.

Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.



Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: ***(AP TET - 2015)***

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3)
Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.

Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.

Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

ఉత్కంఠభరితంగా

బండ లాగుడు పోటీలు

సత్తా చాటిన గుంటూరు జిల్లా ఎడ్ల జతలు



ప్రత్తిపాడు : నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో ఒంగోలు గిత్తల బండలాగుడు పోటీలు ఉత్కంఠ భరితంగా జరుగుతున్నాయి. సోమవారం రాత్రి స్థానిక నూతలపాటి పెదమస్తానమ్మ, గింజుపల్లి తిరపతమ్మ క్రీడా ప్రాంగణంలో గింజుపల్లి పెదబాపయ్యచౌదరి మెమోరియల్ ఒంగోలు జాతి గిత్తల రాష్ట్రస్థాయి బండలాగుడు ప్రదర్శన పోటీలు ప్రారంభమయ్యాయి. మంగళవారం రెండు పళ్ల విభాగంలో గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి వచ్చిన 14 జతలు, నాలుగు పళ్ల విభాగంలో పన్నెండు జతలు పోటీల్లో పాల్గొన్నాయి. విజేతల వివరాలను నిర్వాహకుడు నూతలపాటి పరమేశ్వరరావు ప్రకటించారు.

రెండు పళ్ల విభాగంలో..

ఈ విభాగంలో గుంటూరు గిత్తలు సత్తా చాటాయి. గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం ఇనిమెట్ల గ్రామానికి చెందిన అరిగల కార్తీక్‌నాయుడు గిత్తలు 4,323.4 అడుగులు లాగి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. అలాగే, గుంటూరు జిల్లా ముప్పాళ్ల మండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన శిరిగిరి రామకోటయ్య గిత్తలు 4,240.3 అడుగులు లాగి ద్వితీయ స్థానాన్ని, గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం పెదగార్లపాడుకు చెందిన కానాల వెంకటరెడ్డి గిత్తలు 4,037 అడుగులు లాగి తృతీయ స్థానాన్ని పొందాయి. గుంటూరు టౌన్ అగ్రహారానికి చెందిన చందోలు చినకోటేశ్వరరావు గిత్తలు 3,927 అడుగులు లాగి నాల్గవ స్థానాన్ని, గుంటూరు జిల్లా కొల్లిపరకు చెందిన అల్లం వేమారెడ్డి (ఒక గిత్త), గుదిబండ మణికంఠారెడ్డి (ఒక గిత్త) జత 3,750 అడుగులు లాగి ఐదవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి.

నాలుగు పళ్ల విభాగంలో..

ఈ విభాగంలో ప్రకాశం జిల్లా కురిచేడు మండలం కొట్లపాడు గ్రామానికి చెందిన నుసుం బైపిరెడ్డి గిత్తలు 5,500 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా అమరావతి మండలం లింగాపురం గ్రామానికి చెందిన వట్టికుంట భార్గవ్‌చౌదరి గిత్తలు 5,276.9 అడుగులు లాగి ద్వితీయ స్థానాన్ని, గుంటూరు జిల్లా నకరికల్లు మండలం చల్లగుంట్ల గ్రామానికి చెందిన మేకా అంజిరెడ్డి గిత్తలు 5,000 అడుగులు లాగి తృతీయ స్థానాన్ని సాధించాయి. అలాగే, ప్రకాశం జిల్లా కురిచేడు మండలం కొట్లపాడు గ్రామానికి చెందిన నుసుం బైపిరెడ్డి గిత్తలు 4,750 అడుగులు లాగి నాల్గవ స్థానాన్ని, గుంటూరు జిల్లా శావల్యాపురం మండలం గుంటిపాలెంకు చెందిన మండాది కోటేశ్వరరావు గిత్తలు 4,679 అడుగులు లాగి ఐదవ స్థానాన్ని దక్కించుకున్నాయి. వీరికి నగదు బహుమతులను అందించారు. కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా సూరపనేని రాధాకృష్ణ వ్యవహరించారు.

విజయవాడ కనకదుర్గ ఆలయ భద్రతపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. ఏకంగా అమ్మవారి గర్భ గుడిలోకే ఇతరులు సునాయాసంగా ప్రవేశిస్తున్నారు. దీంతో ఆలయంలో భద్రతా చర్యలపై సర్వత్రా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు, సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంపై ఎప్పుడు ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనని భక్తులు ఆందోళన చెందుతున్నారు. తాంత్రిక పూజలు సైతం నిర్వహిస్తున్నారనే ప్రచారంతో ఆలయ భద్రత విషయం మరోసారి చర్చనీయాంశంగా మారింది.

'దుర్గమ్మ' భద్రమేనా!?



- అమ్మవారి ఆలయంలోకి బయటి వ్యక్తి ప్రవేశం
- ప్రధాన అర్చకుడు తీసుకువచ్చాడంటున్న ఈవో
- సెక్యూరిటీ, దేవస్థానం అధికారులు ఏం చేస్తున్నారనే అనుమానాలు
- విచారణతోనే కేసు ముగుస్తుందా అనే సందేహాలు

సాక్షి, విజయవాడ : దుర్గమ్మ గర్భ గుడిలో దేవస్థానానికి సంబంధం లేని ఓ అర్చకుడు రాత్రి వేళ సంచరించడం, ఆ సమయంలో తాంత్రిక పూజలు జరిగాయనే సమాచారం ఇప్పుడు నగరంలో హాట్ టాపిక్‌గా మారింది. అమ్మవారి అంతరాలయం వద్ద స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఉంటుంది. అలాగే ఆలయ అర్చకులతో పాటు టెంపుల్ ఇన్‌స్పెక్టర్, సూపరింటెండెంట్ ఉంటారు. వీరి కళ్లుగప్పి ఒక వ్యక్తి అంతరాలయం వరకు వెళ్లాడంటే దుర్గ గుడికి ఎంత మేరకు భద్రత ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

తాంత్రిక పూజల కోసమేనా..?

గత నెల 26వ తేదీ రాత్రి 11 గంటల ప్రాంతంలో ప్రైవేటు అర్చకుడు గర్భ గుడి వద్ద ఉన్నట్లు సీసీ టీవీ ఫుటేజ్‌ల్లో బయటపడింది. రాష్ట్ర ప్రభుత్వం మేలు కోసం ప్రధాన ఆలయం మూసివేసే సమయం దాటిన తరువాత అమ్మవార్ని శ్రీ మహిషాసురమర్ధనీదేవిగా అలంకరించి తాంత్రిక పూజలు చేయించారని, ఆ పూజల కోసమే ప్రైవేటు అర్చకుడు వచ్చాడని ప్రచారం జరుగుతోంది. ఉన్నతాధికారులకు తెలియకుండా ప్రైవేటు అర్చకుడు గర్భ గుడి వరకు వెళ్లే అవకాశం లేదు.

శుద్ధి చేసేందుకే వచ్చాడా...

ప్రధాన అర్చకుడు బదరీనాథ్‌బాబు ఆలయాన్ని శుద్ధి చేసేందుకు రాత్రి 11.30 గంటల వరకు ఉంచారని, ఆయనకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో తోడుగా ప్రైవేటు అర్చకుడు దేవాలయాన్ని శుద్ధి చేసేందుకు వచ్చాడని ఈవో సూర్యకుమారి చెబుతున్నారు. అయితే దేవాలయం మూసివేసే సమయం దాటిన తరువాత శుద్ధి చేయాల్సిన అవసరం ఏమిటి? బదరీనాథ్‌బాబుకు సహాయకుడుగా దేవాలయంలో పనిచేసే పరిచారిక అర్చకుల్ని వినియోగించుకోవచ్చు కదా? అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. అయితే ప్రైవేటు వ్యక్తుల్ని దేవాలయంలోకి తీసుకువచ్చేడప్పుడు అక్కడ ఉన్న ఎస్‌పీఎఫ్ సిబ్బంది గుర్తించి ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి ఎందుకు తీసుకువెళ్లలేదనే ప్రశ్న కూడా ఉదయిస్తోంది. తాంత్రిక పూజలు చేయడానికే వచ్చినందునే ఆలయంలోకి అనుమతించారని, దేవస్థానంలో పరిచారికలకు తాంత్రిక పూజలు చేయడం రానందునే బయట అర్చకుడ్ని తీసుకువచ్చారంటున్నారు.

కేవలం బదరీనాథ్‌బాబునే బలి చేస్తున్నారా?

దేవాలయంలో తాంత్రిక పూజలపై వచ్చిన విమర్శల నేపథ్యంలో బదరీనాథ్‌బాబుపై చర్యలు తీసుకుని మిగిలిన అధికారుల్ని రక్షిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఆ సమయంలో డ్యూటీలో ఉన్న టెంపుల్ ఇన్‌స్పెక్టర్, సూపరింటెండెంట్, ఎస్‌పీఎఫ్, ఇతర సిబ్బందిని రక్షించి కేవలం బదరీనాథ్‌బాబును ప్రధాన ఆలయం నుంచి కొండ దిగువన ఉన్న కామధేను అమ్మవారి ఆలయానికి మార్చడంపై విమర్శలు వెల్లువెతుతున్నాయి. ఈ ఘటనపై విచారణ చేయిస్తున్నామంటూ కొంత కాలం తర్వాత మరుగునపరిచి మిగిలిన ఉద్యోగుల్ని రక్షించవచ్చని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. కాగా, అంతరాలయంలోకి ప్రవేశించిన వ్యక్తిని మంగళవారం పోలీసులు విచారించారు. అతను కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలం, విశ్వనాథపల్లికి చెందిన ఘంటశాల పార్థసారథిగా గుర్తించారు. బద్రీనాథ్‌బాబుకు సమీప బంధువు అని సమాచారం.

దేవాలయానికి భద్రతెంత!?

దుర్గ గుడిలో అర్ధరాత్రి ప్రైవేటు అర్చకుడు వచ్చాడంటే దేవాలయానికి ఎంతమేరకు భద్రత ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రెండు దశాబ్దాల క్రితం అమ్మవారి బంగారు ఆభరణాలు చోరీ జరిగిన తరువాత ఆలయానికి సెక్యూరిటీ పెంచామని అధికారులు చెబుతున్నారు. అయితే ఇప్పటికీ డొల్లతనం బయటపడుతోంది. దర్శనం లేని సమయాల్లో ప్రధాన అర్చకుడు వెంట ఎవరు వచ్చినా వార్ని అనుమతిస్తారా? అనే ప్రశ్న తలెత్తుతోంది.

మహేంద్రదేవ్‌కు డీజీపీ, ఎమ్మెల్యే అభినందనలు





మహేంద్రదేవ్‌తో డీజీపీ కరచాలనం, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే ఆర్కే

దుగ్గిరాల (మంగళగిరి) : ఇటీవల భారత ఆర్థిక శాస్త్రవేత్తల సంఘం అధ్యక్షునిగా ఎంపికైన ఆర్థిక రంగ నిపుణుడు, ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ రీసెర్చ్ ఉప కులపతి డాక్టర్ సూర్యదేవర మహేంద్రదేవ్‌ను సోమవారం మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) కలిసి అభినందనలు తెలిపారు. తుమ్మపూడి గ్రామంలోని ఆయన స్వగృహంలో మహేంద్రదేవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొద్దిసేపు ఆయనతో ముచ్చటించారు. వ్యవసాయం గిట్టుబాటుకాక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆర్కే ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పేదలు, రైతుల సంక్షేమం కోసం పాటు పడాలని విజ్ఞప్తి చేశారు. కాగా, మహేంద్రదేవ్ మాట్లాడుతూ కేంద్ర వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయక సంఘం (సీఏసీపీ) చైర్మన్‌గా తాను పని చేయడం జీవితంలో సంతృప్తినిచ్చిందన్నారు. అనంతరం గ్రామస్తులు ఆయనను దుశ్శాలువ, పూల మాలలతో సత్కరించారు. ఆయన సాధించిన విజయాలను కొనియాడారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ సభ్యులు యేళ్ళ జయలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యడ్ల సాయికృష్ణ, పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, కొరిటాల సురేష్, కొప్పుల శ్రీనివాసరావు, వాసిరెడ్డి కుశలప్రసాద్, సూర్యదేవర సత్యానారాయణప్రసాద్, కొత్తపల్లి సాంబశివరావు, గుంటుపల్లి రమేష్, మక్కె శివలింగ ప్రసాద్, వల్లభనేని సాంబశివరావు, వడ్డేశ్వరపు రజనీకాంత్, బనరావూరి రాంబాబు ఉన్నారు.

మహేంద్రదేవ్‌ను కలిసిన డీజీపీ..

రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన మన్నమాలకొండయ్య తుమ్మపూడిలో డాక్టర్ మహేంద్రదేవ్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఇటీవల మృతి చెందన మహేంద్రదేవ్ మాతృమూర్తి సులోచన దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా, డీజీపీ ఎలాంటి సెక్యూరిటీ లేకుండా వచ్చారు. దీంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

విజయవాడ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ అర్జున్‌రావు



గుంటూరు మెడికల్ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ కుంభా అర్జున్‌రావును నియమిస్తూ మంగళవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గుంటూరు డీఎంహెచ్‌వో కార్యాలయంలో జిల్లాశిక్షణ సంఘం ప్రాజెక్టు ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. రెండేళ్ళపాటు చీఫ్ మెడికల్ ఆఫీసర్‌గా విజయవాడ కార్పొరేషన్‌లో విధులు నిర్వహించేలా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.

నేటి నుంచి ఏయూలో క్రికెట్ సంబరం

పాల్గొననున్న 98 సౌత్ జోన్ వర్సిటీ జట్లు


విశాఖ స్పోర్ట్స్ : పాతికేళ్ల విరామం అనంతరం ఆంధ్ర విశ్వ కళా పరిషత్ దక్షిణ మండలంలోని అంతర్ వర్సిటీల మెన్ క్రికెట్ పోటీలకు ఆతిథ్యమిస్తోంది. బుధవారం నుంచి 12వ తేదీ వరకు ఈ పోటీలు జరగనుండగా.. సౌత్ జోన్‌లోని 98 జట్లు నాలుగు పూల్స్‌లో తలపడనున్నాయి. ఈ టోర్నీలో ఫైనల్స్‌కు చేరిన రెండు జట్లకు ఆల్ ఇండియా అంతర్ వర్సిటీ మెన్ క్రికెట్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు అర్హత కల్పించనున్నారు. సౌత్‌జోన్ విజేతగా నిలిచిన జట్టు బీసీసీఐ నిర్వహించే ఆల్ ఇండియా విజ్జీ ట్రోఫీలో ఆడేందుకు అర్హత సాధిస్తుంది. ఏయూలో పోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఉప కులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయనతో రిజిస్ట్రార్ ఆచార్యవి.ఉమామహేశ్వరరావు, రఘు ఇంజినీరింగ్ కళాశాల అధినేత కె.రఘు, ఏయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి విజయ్‌మోహన్ ఉన్నారు. కాగా, 9న ప్రీ క్వార్టర్స్, 10న క్వార్టర్స్, 11న సెమీస్, 12న ఫైనల్స్ జరగనున్నాయి. ప్రీక్వార్టర్స్ వరకు ఇన్నింగ్స్‌కు 25 ఓవర్లు కాగా, క్వార్టర్స్ నుంచి ఇన్నింగ్స్‌కు 50 ఓవర్లగా మ్యాచ్‌లు సాగనున్నాయి. మ్యాచ్‌లను మ్యాట్, టర్ఫ్ వికెట్‌పై నిర్వహిస్తామని ఏయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి విజయ్‌మోహన్ తెలిపారు.

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.


కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F

నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్ధిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





నిజమైన పండుగ

- ఉత్సాహంగా 'సాక్షి' పండుగ సంబరాలు
- పదో డ్రా విజేత సోనోవిజన్ కస్టమర్
- డ్రా తీసి విజేతను ఎంపిక చేసిన తొమ్మిదో డ్రా విజేత
- ఎంజీ రోడ్డులోని రాపోర్ట్ షోరూమ్‌లో డ్రా నిర్వహణ
- మెయిన్ స్పాన్సర్‌గా సోనోవిజన్

లబ్బీపేట(విజయవాడతూర్పు) :

పండుగను అందరూ జరుపుకుంటారు. దీనికి ఖర్చువుతుంది. కానీ కొనుగోలుదారులను లక్షాధికారులను చేస్తూ 'సాక్షి' నిర్వహిస్తున్న పండుగే వినియోగదారులకు అసలైన పండుగ అని పలువురు వ్యాఖ్యానించారు. 'సాక్షి' పండుగ సంబరాలు ఉత్సాహంగా కొనసాగుతున్నారు. డిసెంబరు 23న ప్రారంభమైన పండుగ సంబరాల్లో భాగంగా ఇప్పటివరకూ పది డ్రాలు నిర్వహించి, పది మంది లక్షాధికారులను ప్రకటించారు. మంగళవారం పదో డ్రా మహాత్మాగాంధీ రోడ్డులోని రాపోర్ట్ షూస్ షోరూంలో జరిగింది. తొమ్మిదో డ్రా విజేత వి. ప్రవీణ్‌కుమార్ డ్రా తీసి విజేతను ప్రకటించారు. సోనోవిజన్ కస్టమర్ ఎస్. రామకృష్ణ విజేతగా నిలిచి రూ. లక్ష నగదును బంపర్ బహుమతిగా గెలుపొందారు. అనంతరం షోరూం సిబ్బంది, కస్టమర్లు డ్రా తీసి మరో ఐదుగురిని కన్సొలేషన్ బహుమతులకు ఎంపిక చేశారు. 'సాక్షి' పండుగ సంబరాల డ్రాలో తాము పాల్గొనేందుకు కస్టమర్లు అమితాసక్తి కనబరుస్తున్నారు. కార్యక్రమంలో ప్రాఫిట్ షూ కంపెనీ జోనల్ ఇన్‌చార్జ్‌లు ఎస్. సతీష్‌కుమార్, ఎ. కృష్ణప్రసాద్, న్యూ ప్రాజెక్ట్ మేనేజర్లు వి. శివకుమార్‌రెడ్డి, బి. పేరయ్య, పి. శ్రీనివాస్, 'సాక్షి' డీజీఎం(యాడ్స్) బి. రంగనాథ్, యాడ్స్ మేనేజర్ జేఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


రాపోర్ట్ షూస్‌లో డ్రా తీసి విజేతను ప్రకటిస్తున్న తొమ్మిదవ డ్రా విజేత ప్రవీణ్‌కుమార్, ప్రాఫిట్ షూ కంపెనీ ప్రతినిధి పేరయ్య, రంగనాథ్ తదితరులు

పదో డ్రా విజేతలు వీరే

సోనోవిజన్ కస్టమర్ ఎస్. రామకృష్ణ బంపర్ బహుమతి రూ.లక్షనగదును గెలుపొందారు. కాగా ప్రాఫిట్ షూ కంపెనీ కస్టమర్ సుధ మొదటి కన్సొలేషన్‌ను, థారాస్ మొబైల్స్ కస్టమర్ రాజా రెడ్డి రెండో కన్సొలేషన్‌ను, సోనోవిజన్ కస్టమర్‌లు ఎం. అంజమ్మ మూడో కన్సొలేషన్, వై. మురళీకృష్ణ నాలుగో కన్సొలేషన్, ప్రాఫిట్ షూ కంపెనీ కస్టమర్ కె. క్రాంతి ఐదో కన్సొలేషన్ బహుమతిని గెలుపొందారు.

స్పాన్సర్స్ వీరే

'సాక్షి' పండుగ సంబరాల్లో మెయిన్ స్పాన్సర్‌గా సోనోవిజన్ వ్యవహరిస్తుండగా సపోర్టెడ్ బైగా కళానికేతన్, పవర్డ్‌బైగా బిగ్‌సిలు ఉన్నాయి. కో స్పాన్సర్స్‌గా రాధామాదవ్ టయోటా, రాపోర్ట్ షూస్, థారాస్, మారుతి సుజికీకి చెందిన మిత్రా ఆటో ఏజెన్సీస్, వరుణ్ మారుతీ, సంతోష్ మారుతీ షోరూమ్స్ వారు వ్యవహరిస్తున్నారు. గిఫ్ట్ స్పాన్సర్స్‌గా ట్విల్స్, సెల్ కాన్, వైట్‌హౌస్, దుర్గా మెగా ఫర్నిచర్ మార్ట్, నిత్యం వంట నూనెలు వారు ఉన్నారు. పండుగ సంబరాలకు టీవీ పార్టనర్‌గా 'సాక్షి' టీవీ, రేడియో పార్టనర్‌గా రెడ్ ఎఫ్ఎం వారు వ్యవహరిస్తున్నారు.

గొప్ప అనుభూతి



తాను గుడివాడలోని సోనోవిజన్‌లో ఎల్ఈడీ టీవీ కొనుగోలు చేశాను. ఆ సమయంలో 'సాక్షి' పండుగ సంబరాలు కూపన్లు ఇవ్వగా వాటిని పూర్తి చేసి బాక్సులో వేశాను. బహుమతి వస్తుందని భావించలేదు. 'సాక్షి' వారు సోమవారం ఫోన్ చేసి బహుమతి పొందినట్లు చెప్పగా నమ్మలేదు. తర్వాత సోనోవిజన్ షోరూం వారు ఫోన్ చేయగా అక్కడి వెళ్లి కన్ఫామ్ చేసుకున్నా. తాను విజేతగా నిలవడం ఎంతో ఆనందంగా ఉంది. మళ్లీ నేను డ్రా తీసి విజేతను ఎంపిక చేయడం గొప్ప అనుభూతినిచ్చింది.

– వి. ప్రవీణ్‌కుమార్, తొమ్మిదో డ్రా విజేత

వ్యాపారవేత్తల భాగస్వామ్యం బాగుంది



నగరంలో ఐదేళ్లుగా 'సాక్షి' ఆధ్వర్యంలో పండుగ సంబరాలు విజయవంతంగా నిర్వహించడం అభినందనీయం. ఈ సంబరాల్లో వ్యాపారవేత్తలను భాగస్వాములను చేస్తూ ఆయా షోరూమ్‌ల కస్టమర్‌లను విజేతలుగా నిలుపుతూ ప్రతి ఏటా 15 మందికి రూ. లక్ష బహుమతి అందచేయడం గొప్ప విషయం. ఇంత పారదర్శకంగా డ్రాలు నిర్వహిస్తూ బహుమతులు అందజేస్తున్న 'సాక్షి' రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నా.

– బి పేరయ్య, న్యూ ప్రాజెక్ట్ మేనేజర్, ప్రాఫిట్ షూ కంపెనీ

విధుల్లో అలసత్వం వద్దు : ఎస్పీ


సమావేశంలో అధికారులకు సూచనలిస్తున్న ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠి

కోనేరుసెంటర్: విధి నిర్వహణలో పోలీసులు అలసత్వం వహించరాదని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పేర్కొన్నారు. మంగళవారం ఆయన జిల్లాలోని డీఎస్పీలు, సీఐలతో జన్మభూమి – మాఊరు కార్యక్రమం బందోబస్తుపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా విధులు నిర్వహించాలన్నారు. జన్మభూమి – మాఊరు సభలు ప్రశాంత వాతావరణంలో ముగిసేలా బందోబస్తు ఉండాలని చెప్పారు. ఇతర శాఖల అధికారుల సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎలాంటి దుర్ఘటనలు చోటు చేసుకున్నా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమానికి భంగం కలిగించే వ్యక్తులను ఉపేక్షించవద్దని చెప్పారు. సభలు, సమావేశాలు జరిగే ప్రాంతాలపై నిఘా ఉంచి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తుండాలని సూచించారు. ఏఎస్పీ సోమంచి సాయికృష్ణ, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వరరావు

భవానీపురం(విజయవాడ పశ్చిమ) : ఏపీఎస్ఆర్టీసీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) ఎ. వెంకటేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. కేదారేశ్వరరావు, రీజినల్ కమిటీ సభ్యులు ఎస్‌పీ శేషగిరిరావు, కె. రాంబాబు, పి. శివయ్యలు మంగళవారం బస్టేషన్‌లోని ఆయన చాంబర్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

'జన్మభూమి'కి బొట్టు పెట్టి పిలవండి

అధికారులకు కలెక్టర్ ఆదేశం



విజయవాడ : జన్మభూమి ప్రజల పండుగ అని, ప్రతి ఒక్కరికి బొట్టు పెట్టి పిలవాలని జిల్లా కలెక్టర్ బి. లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలో క్యాంపు కార్యాలయం నుంచి ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభల్లో గ్రామంలో జరిగిన అభివృద్ధిపై చర్చతో పాటు గ్రామాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధంచేయాలన్నారు. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారితో గ్రామసభల్లో మాట్లాడించాలని చెప్పారు. జన్మభూమి ముగింపు సందర్భంగా ఈనెల 11వ తేదీన గ్రౌండింగ్ మేళా నిర్వహించి అన్ని ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఉపకరణాలు లబ్ధిదారులకు అందించాలని సూచించారు.

సోనోవిజన్ హోండా అమేజ్ కారు విజేత వీఆర్‌కే ప్రసాద్


లక్కీ డ్రా కూపన్‌ను తీస్తున్న మంత్రి ఉమా, అవినాష్

సూర్యారావుపేట(విజయవాడసెంట్రల్): రాష్ట్రంలో అందరికన్నా తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో సేవలందించే అతి పెద్ద ఎలక్ట్రానిక్ షోరూం సోనోవిజన్ అని మంత్రి దేవినేని ఉమామమహేశ్వరరావు అన్నారు. సోనోవిజన్ క్రిస్మస్, న్యూయర్ సేల్ సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏలూరురోడ్డులోని సోనోవిజన్ షోరూం (ప్రియదర్శిని బిల్డింగ్)లో కొనుగోలుదారులకు లక్కీ డ్రా నిర్వహించారు. మంత్రి ఉమామహేశ్వరావు, దేవినేని అవినాష్, కార్పొరేటర్ కోసూరు శైలజ ముఖ్య అతిథులుగా పాల్గొని కొనుగోలుదారుల సమక్షంలో డ్రా తీసి విజేతలను ప్రకటించారు. లక్కీ డ్రాలో మురళీనగర్‌కు చెందిన వీఆర్‌కే ప్రసాద్(కూపన్ నంబర్–26173) హోండా అమేజ్ కారును, సింగ్‌నగర్‌కు చెందిన సాయి విధూర్ (కూపన్ నంబర్–16381) ఎల్ఈడీ టీవీని, చిట్టినగర్‌కు చెందిన షేక్ రబ్బాని (కూపన్ నంబర్–088789) రిఫ్రిజిరేటర్‌ను, మంగళగిరికి చెందిన టి.సుధీర్ (కూపన్ నంబర్ –107616) వాషింగ్ మెషిన్‌ను గెలుపొందారు. సోనోవిజన్ పార్టనర్ పి.భాస్కరమూర్తి మాట్లాడుతూ న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా డిస్కౌంట్ సేల్‌లో అన్ని కంపెనీల ఎల్ఈడీ, ఫ్రిజ్, వాషింగ్ మెషిన్, ఏసీలను వడ్డీ లేని వాయిదాలలో అందిస్తున్నామని వివరించారు.

ఉపాధి కోర్సుల్లో శిక్షణ

సాక్షి, విజయవాడ : ఉపాధి కోర్సులలో మూడు నెలలు శిక్షణ ఇస్తామని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వాహకుడు సీహెచ్ నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ ఆఫీస్, ట్యాలీ, కమ్యూనికేషన్స్ సాఫ్ట్ స్కిల్స్, హార్డ్‌వేర్, టైపింగ్ తదితర అంశాలలో గొల్లపూడి సమీపంలోని న్యూ జోజినగర్‌లో ఈడీయూ జాబ్స్ సెంటర్‌లో శిక్షణ ఇస్తామన్నారు. ఉచిత వసతి, భోజనం సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌తో పాటు పదో తరగతి ఉత్తీర్ణులైన 18 నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులన్నారు. ఇతర వివరాలకు సెల్ : 8639119580, 7680002619 సంప్రదించాలని కోరారు.

కేయూ క్రికెట్ జట్టు ఎంపిక


ఎంపికైన జట్టుతో సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపల్ కె.చంద్రశేఖర్

విజయవాడ స్పోర్ట్స్: విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో బుధవారం నుంచి ఈనెల 12 వరకు జరుగనున్న సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నీలో పాల్గొనే కృష్ణా యూనివర్సిటీ జట్టును జట్టు సెలెక్షన్ కమిటీ చైర్మన్, సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపల్ కె.చంద్రశేఖర్ మంగళవారం ప్రకటించారు. జట్టులో సీహెచ్ కౌశిక్, వై.ప్రమోద్, పి.సాయిపరశురామ్, కె.ఆకాష్ (పీబీ సిద్ధార్థ కళాశాల), టి.శివకుమార్, ఎంఎస్ నిఖిల్‌నాయుడు, ఎం.శ్రీనివాస్, ఎ.సుసంకీర్త్, డి.ఉత్తమ సాయి (నలంద డిగ్రీ కళాశాల), జి.అవినాష్ బాబు (కేవీఎస్ఆర్) స్కోప్స్ విజయవాడ), ఎస్.సాయిపవన్ (ఎస్ఆర్ఆర్), పి.రవితేజ, కె.లవ రాజు (కేబీఎన్), డి.విక్టర్ ప్రభాకర్(కేవీఎస్ఆర్ స్కోప్స్), ఎం.సోమశేఖర్ (గుడివాడ ఏఎన్ఆర్), బీఎన్.రంగా (నోబుల్) ఎంపికయ్యారు.

పైరుకు ఎలుకల బెడద

గుడ్లవల్లేరు(గుడివాడ): ఖరీఫ్‌లో వరి పైరుపై ఎలుకల దాడి సాగు రైతులకు సంకటంగా మారింది. రైతులు బుట్టలతో ఎలుకలను పట్టించటం, కలుగుల్లో పొగ పెట్టడం వంటి చర్యలను తీసుకున్నారు. ఈ ప్రక్రియల వలన నూటికి 80శాతమే ఎలుకలు నిర్మూలించబడ్డాయి. కొన్ని చోట్ల సామూహిక ఎలుకల నివారణ జరుగక 20శాతం ఎలుకలు తప్పించుకున్నాయి. ప్రస్తుతం అవి ఈనిక దశలో ఉన్నాయి. దీంతో రబీలో పంటలు సాగవుతున్న ప్రాంతాల్లో ఎలుకల దాడి అధికంగా ఉంది. ఈ ఎలుకల నివారణపై మచిలీపట్నం ఏరువాక కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.వసంతభాను ఎలుకల వలన పంటలకు వచ్చే నష్టాలు, వాటి నివారణపై అందిస్తున్న సలహాలివి.



డాక్టర్ వసంతభాను



మినుము చేలో ఎలుకలను పట్టేందుకు బుట్టలు పెడుతున్న దృశ్యం



ఎలుకల్ని పట్టడానికి వెళ్తున్న పనివారు

మినుము, పెసరకు చేటు...

ప్రస్తుతం మినుము, పెసర చేలల్లో పైరు పలుచగా ఉంది. ఇది గుబురుగానూ, దట్టంగా పెరిగే సమయానికి ఎలుకలు స్థావరాలు ఏర్పాటు చేసుకోవటానికి అనుకూలంగా ఉంటుంది. గింజలు తయారయ్యాక వాటిని నాశనం చేసి, బొరియల్లోకి తీసుకెళ్తాయి. ఎకరాకు అరబస్తా వరకూ నష్టం వాటిల్లుతుంది.

ఎలుక ఒక ఈతకు 5-21పిల్లలు ఈనిక...

ఎలుకలు సంతతి అనంతం. ఈతకు 5–21 పిల్లల వరకూ ఎలుక ఈనుతుంది. రైతులంతా సామూహిక ఎలుకల నివారణ ప్రక్రియ ఆచరించకపోతే ఎలుకలను నిర్మూలించటం మానవ సాధ్యం కాని పనే. ఎలుకలు 2–3 మాసాలకే యుక్త వయసును సంతరించుకుంటాయి. 4–8 రోజుల లోపే ఎదకాలం ఉంటుంది. 20–30రోజుల్లో గర్భ ధారణ జరుగుతుంది. అసలు ఎలుక ఆయువు 12–18నెలలు ఉంటుంది. తక్కువ ఆయువు ప్రమాణమైనా ఎలుకలు తమ అసాధారణ పిండోత్పత్తితో గర్భం దాల్చేంతవరకూ తుదముట్టించకుండా ఉంటే, దిగుబడులు పూర్తిగా దిగజారతాయి. ఒక జత ఎలుకలు అనుకూల పరిస్థితుల్లో ఉంటే ఏడాదికి 2వేలు, మూడేళ్లకు 35కోట్ల సంతతిగా అభివృద్ధి చెందే అవకాశాలున్నాయి.

సామూహిక నివారణే మార్గం...

సామూహికంగా ఎలుకలను నివారించకపోతే పంట దిగుబడులు చేజారిపోతాయి. పంట చేలల్లో పందికొక్కు, చిన పందికొక్కు, పొలమెలుక, ఇంటెలుక, చిట్టెలుక జాతులు వరిపైరుకు నష్టం కలిగిస్తాయి. చుట్టుపక్కలున్న 250ఎకరాలలో సామూహికంగా ఎలుకల మందు(బ్రోమోడయొలోన్)ను పొలాల్లో పెట్టాలి. అపుడే సామూహిక ఎలుకల నివారణ సాధ్యమవుతుంది. ఏ పొలానికి సంబంధించిన రైతు ఆ పొలంలో మాత్రమే మందును వాడితే పక్కనున్న చేలల్లోకి ఎలుకలు చొరబడే అవకాశాలున్నాయి. 96పాళ్ల నూకలు, రెండు పాళ్ల నూనె, రెండు పాళ్లను మందును పది గ్రాముల చొప్పున బొరియల్లో పెట్టాలి. రైతులు ఒకేసారి సామూహికంగా ఈ ప్రక్రియను నిర్వహించే విషయం మరచిపోకూడదు. ఈ ప్రక్రియతో ఎలుకలను పూర్తి స్థాయిలో తుదముట్టించవచ్చు. ఎలుకల బొరియల్లో ఊదర యంత్రాన్ని ఉపయోగించి, పొగ పెట్టే రైతులు కూడా ఉన్నారు. ఎలుకలకు సహజ శత్రువులైన పాములు, గుడ్లగూబలను రైతులు కాపాడుకోవలసిన అవసరం ఉంది. విచక్షణ రహితంగా క్రిమి సంహారకాలు వాడితే సాగు చేసే చేలల్లో తిరిగే పాములు, గుడ్లగూబలు చనిపోయే అవకాశాలుంటాయి. దీంతో శత్రువులు లేక ఎలుకల సంతతి అధికమైపోతుంది. కాబట్టి అవసరమైనపుడే మాత్రమే క్రిమి సంహారాలను వాడాలి.

మేయర్ వెంటనే రాజీనామా చేయాలి

వైఎస్సార్ సీపీ ఫ్లోర్‌లీడర్ పుణ్యశీల

పూర్ణానందంపేట(విజయవాడవెస్ట్): 'మా పార్టీ కార్పొరేటర్లు నన్ను బెదిరిస్తున్నారు.. పాలన చేయలేక పోతున్నా..' అంటూ మేయర్ ప్రకటించటం హాస్యాస్పదంగా ఉందని నగరపాలక సంస్థ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్ష నాయకురాలు బండి నాగేంద్రపుణ్యశీల పేర్కొన్నారు. సభ్యులను అదుపు చేయలేని పక్షంలో పదవికి రాజీనామా చేయాలని ఆమె డిమాండ్ చేశారు. నగరపాలక సంస్థలోని తన చాంబర్‌లో విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పుణ్యశీల మాట్లాడుతూ ఇందిరాగాంధీ స్టేడియం వద్ద షాపు కేటాయింపు విషయంలో మేయర్ మాటలు మార్చటం దారుణమన్నారు. దళితులకు కేటాయిస్తూ స్టాండింగ్ కమిటీలో తీర్మానించిన ఇప్పటి వరకు దానిపై ఎందుకు సంతకం చేయలేదో చెప్పాలని కోరారు. నగరంలో పాలన గాడితప్పి కుంటుపడుతున్న పట్టించుకోక పోవటం అత్యంత దారుణమన్నారు. కార్పొరేషన్ భవనాలను తాకట్టు పెట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. పుష్కరాల నిధులు, జేఎన్‌యూఆర్ఎం నిధులు రూ.వంద కోట్లకు పైగా బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సి ఉన్న వాటిని తీసుకువచ్చేందుకు ప్రయత్నించటం లేదని మండిపడ్డారు. నగరంలో అభివృద్ధి పనులు నిలిచిపోయినట్లు చెపారు. స్టామ్ వాటర్ డ్రెయిన్ పనులు నత్తనడకన సాగుతున్న పట్టించుకునే వారు లేకుండ పోయారని పుణ్యశీల పేర్కొన్నారు.

టీడీపీ జాతరలా జన్మభూమి

విజయవాడ: తెలుగుదేశం పార్టీ జాతరలా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ విమర్శించారు. మంగళవారం ఆయన ఆంధ్రరత్న భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో పింఛన్లు, రేషన్ కార్డులు ఇప్పించేందుకు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు దళారుల పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు అందినకాడికి సొమ్ము దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వంలో పేదలకు న్యాయం జరగడం లేదన్నారు. గతంలో చంద్రబాబునాయుడును అందరూ హైటెక్ సీఎం అనేవారని చెప్పారు. ఇప్పుడు ఆయన పేరెత్తితేనే అవినీతి, దుబారా ముఖ్యమంత్రిగా చెపుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.2 వేల కోట్లు విడుదల చేయటం లేదన్నారు. వివిధ సామాజిక వర్గ కార్పొరేషన్ల ద్వారా చదువుకునే పిల్లలకు అందాల్సిన ఆర్థిక సాయం ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. సంక్షేమ హాస్టళ్లలో కనీస వసతులు లేక విద్యార్థులు కునారిల్లు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నా, విషజ్వరాల బారిన పడిన పేద ప్రజలకు వైద్యం అందకపోయినా, ఆడపిల్లలకు మహిళలకు రక్షణ కరువైనా పట్టించుకునే నాథుడే లేరన్నారు.

గరుడ వాహనంపై నిత్యోత్సవ మూర్తి

పటమట(విజయవాడతూర్పు): నిత్యోత్సవ మూర్తి వేంకటేశ్వరస్వామిని గరుడ వాహనంపై మంగళవారం ఊరేగించారు. పటమట రైతు బజారు ఎదురుగా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో శ్రీ లక్ష్మీ శ్రీనివాస వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవంలో భాగంగా మంగళవారం భక్తులు మోసిన పల్లకిపై గరుడ వాహనం ఉంచి ఆ వాహనంపై వైకుంఠ నాథున్ని సర్వలంకృతుడై ఆసరం అధిష్టించారు.



శ్రీవారి నిత్య కల్యాణం నిర్వహిస్తున్న ఆగమ పండితులు

సహస్ర దీపాలంకరణ..

మలయప్ప స్వామి మంగళవారం సాయంత్రం కొలువు మండపంలో సహస్ర దీపాంతుల మధ్య ఊంజల్ సేవ నిర్వహించారు. అర్చకుల తులసి మాలతో ప్రబంధామ సంధానం చేస్తూ సాయిత్తురుళ శ్రీశైలేశ దయాపాత్రం అని ప్రారంభించగా శయన మండపంలో ఉన్న అధ్యాపకుల సుస్వరంగ ప్రభందసేవాకాలం పారాయణ చేశారు. ఉదయం తోమాల సేవలో శ్రీ ఆండాళ్ విరిచితమై తిరుప్పావై తొండరడిప్పోడి ఆళ్వార్ రచించిన తిరుప్పళ్లిమొళుచ్చి.. తిరుప్పళ్లండు (పెరియాళ్వార్)మొదలైన పాశురాలను పఠించారు.

తెల్లజిల్లేడుతో..

ఆరోగ్యానికి సూర్యుడు కారణభూతుడని, సూర్యుని ప్రీతికరమైన అర్కపత్రం(తెల్లజిల్లేడు)ను ప్రధాన ద్రవ్యంగా వినియోగించి ఆయుర్హోమం నిర్వహించారు. నిత్యోత్సవంలో భాగంగా శ్రీదేవి భూదేవితో శ్రీవారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.

నేత్ర పర్వంగా సువర్ణ అష్టాదళ పాద పద్మారాధన..

తిరుమలలో మంగళవారం ఆరు గంటలకు రెండో అర్చనగా 108 బంగారు అష్టాదళ పద్మాలతో విరాట్టుకు ప్రత్యేక అర్చన నిర్వహించారు. విష్ణుసహస్ర నామాలతో స్వామివారిని పూజిస్తూ 108 పుష్పాలతో స్వామికి కైంకర్యం నిర్వహించారు. ఈ సేవకు భక్తుల నయనానందకరంగా శ్రీవారి దర్శించారు. కార్యక్రమంలో గరిమేళ్ల నాని, దూపగుంట్ల శ్రీనివాస్, కృష్ణారావు, ఉదయ గిరి శ్రీనివాస్, మానేపల్లి లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు.

అలరించిన మిమిక్రీ

వన్‌టౌన్(విజయవాడవెస్ట్): విజయవాడ పుస్తక మహోత్సవంలో భాగంగా మంగళవారం రాత్రి పుస్తక మహోత్సవ ప్రాంగణంలో నిర్వహించిన మిమిక్రీ అలరించింది. ఏపీ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుంటూరుకు చెందిన మిమిక్రీ కళాకారుడు బత్తుల శివ (మిమిక్రీ శివ) ఆకట్టుకున్నారు. నందమూరి తారక రామారావు మొదటి తరం డైలాగ్స్‌ను చివరి దశలో పలికిన డైలాగ్స్‌ను వినిపించి అందరి అభినందనలు అందుకున్నారు. కార్యక్రమాన్ని పుస్తక మహోత్సవ కార్యదర్శి లక్ష్మయ్య నిర్వహించారు.

గురుకులాల్లో నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి

జిల్లా కో ఆర్డినేటర్ యానాది



విస్సన్నపేట(తిరువూరు): జిల్లాలోని సాంఘిక సంక్షేమశాఖ పరిధిలోని 14 గురుకుల పాఠశాల, కళాశాలల్లో నూరుశాతం ఉత్తీర్ణతకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు సాంఘిక సంక్షేమశాఖ జిల్లా కో ఆర్డినేటర్ పి.యానాది అన్నారు. మండలంలోని నరసాపురం బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పది, ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గురుకుల కళాశాలలో బైపీసీ చదువుతున్న మల్లాది స్నేహకు మార్కులు తక్కువ వచ్చాయని కొట్టడం వాస్తవమేనని, టీచర్‌పై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పార్వతీపురం ప్రయివేటు స్కూలులో విద్యార్థుల నేత్ర సమస్యలపై నివేదికకు ఆదేశం

సాక్షి, అమరావతి: విజయనగరం జిల్లా పార్వతీపురం సురేష్ స్కూల్లో న్యూ ఇయర్ వేడుకల్లో విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై తక్షణమే నివేదిక పంపాలని డిప్యూటీ డీఈఓ సత్యనారాయణను పాఠశాల విద్యాశాఖ ఇన్‌చార్జి కమిషనర్ జి.శ్రీనివాస్ ఆదేశించారు. పాఠశాలలో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన లైటింగ్‌తో విద్యార్థులు నేత్ర సంబంధ సమస్యతో చూపు మందగించింది. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగగా పాఠశాల యాజమాన్యం పట్టించుకోలేదు. ఈ సమయంలో పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డీఈఓ సత్యనారాయణ యాజమాన్యానికి వత్తాసు పలికేలా వ్యవహరిస్తూ మీడియాను ఎందుకు రానిచ్చారని మండిపడ్డారు. మీడియాను బయటకు పంపేయాలని స్కూల్ యాజమాన్యానికి సలహా ఇచ్చారు. దీనిపై ప్రసార మాధ్యమాల్లో వచ్చిన వార్తలతో పాఠశాల విద్యాశాఖ ఇన్‌చార్జి కమిషనర్ శ్రీనివాస్ డిప్యూటీ డీఈఓను వివరణ అడిగారు. విద్యార్థుల పరిస్థితిపై ఆరా తీయడంతో పాటు అందుకు కారణాలపై తక్షణమే నివేదిక పంపాలని ఆదేశించారు. మీడియాతో వ్యవహరించిన తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తంచేస్తూ ఇకపై సరిగా నడుచుకోవాలని సూచించారు.

ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ క్రికెట్ జట్టు ఎంపిక


జట్టుతో వీసీ డాక్టర్ సీవీ రావు. రిజిస్ట్రార్ డాక్టర్ అప్పలనాయుడు

విజయవాడ స్పోర్ట్స్: విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నీలో పాల్గొనే జట్టును ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఇ.త్రిమూర్తి మంగళవారం వెల్లడించారు. జట్టులో కె.వెంకటసాయిరామ్, కె.అకాష్ (సిద్ధార్థ మెడికల్ కళాశాల), ఆర్.గౌతమ్, ఎస్‌వీఎస్ సందీప్, జి.హర్షసాయికృష్ణ (ఎన్ఆర్ఐ), ఎం.మహేష్, సీహెచ్.పాండురంగారెడ్డి (ఆశ్రమ్ మెడికల్ కళాశాల), పీఆర్ రోహిత్ (రంగరాయ మెడికల్ కళాశాల), జేఎఫ్ ఫ్రెజిన్‌రోజ్ (అనంతపూర్ కస్తూరి ఫిజియోథెరపీ కళాశాల), ఎల్.గోకుల్‌సాయి బాలాజీ, కె.అశ్విత్ (జీఎస్ఎల్), జి.సంతోష్‌రావు(కోనసీమ మెడికల్ కళాశాల), ఆర్.హరిచరణ్, కె.సాయిగోపీనాథ్ (కాటూరి మెడికల్ కళాశాల), ఎస్‌వీఎస్ షణ్ముఖ్ (ఆంధ్ర మెడికల్ కళాశాల), జీఎస్‌వీఎస్ సౌమిత్‌చౌదరి (మహారాజ మెడికల్ కళాశాల) ఎంపికయ్యారు. జట్టుకు కోచ్‌గా ఎస్ఎం ఇర్ఫాన్ (సిబార్ డెంటల్ కళాశాల పీడీ) వ్యవహరిస్తారు. మంగళవారం పయనమైన జట్టుకు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ సీవీ రావు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు, ఏపీ మెడికల్ కౌన్సిల్ డాక్టర్ వై.రాజారావు పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డి ఫొటోగ్రఫీ అద్భుతం


ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న మల్లాది విష్ణు

వైఎస్సార్ సీపీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణు

మధురానగర్ (విజయవాడ సెంట్రల్): గ్రామీణ భారతాన్ని తన ఫొటోగ్రఫీతో చూపించిన శ్రీనివాసరెడ్డి మన తెలుగు వాడు కావటం గర్వకారణమని వైఎస్సార్ సీపీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లాది విష్ణు అన్నారు. స్థానిక గాంధీనగర్‌లోని జీ3 రాజ్ యువరాజ్ థియేటర్‌లో మంగళవారం రామకృష్ణ, శ్రీకాంత్, గౌస్ ఆధ్వర్యంలో ప్రముఖ ఫొటోగ్రాఫర్ తమ్మా శ్రీనివారెడ్డి గ్రామీణ భారతంలో జనజీవన స్రవంతిపై ఫొటో ఎగ్జిబిషన్ జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లాది విష్ణు మాట్లాడుతూ అంతర్జాతీయంగా ఇప్పటి వరకు 169 పతకాలు, 482 అవార్డులు, 832 ప్రతిభ పత్రాలు అందుకోవటం శ్రీనివాసరెడ్డి ప్రతిభకు నిదర్శనమన్నారు. ఆయన తీసిన 4500కుపైగా ఫొటోలు అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శితమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్టు ఇండ్ల రామసుబ్బారెడ్డి, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు, న్యాయవాది ప్రసాద్, 42వ డివిజన్ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ దుర్గారావు పాల్గొన్నారు.

వర్సిటీ ఉద్యోగి సస్పెన్షన్

ఏఎన్‌యూ: ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో రిమాండ్‌లో ఉన్న వర్సిటీ ఉద్యోగి శ్రీనివాసరెడ్డిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత ఏడాది డిసెంబరు 5న అరెస్టు అయి నాలుగు రోజుల రిమాండ్‌లో ఉన్నాడు. ప్రభుత్వ ఉద్యోగి 48 గంటలు రిమాండ్‌లో ఉండడంతో వర్సిటీలో టైమ్‌స్కేల్ ఎన్ఎంఆర్‌గా పని చేస్తున్న ఈమని శ్రీనివాసరెడ్డిని సస్పెండ్ చేశారు. ఇదే కేసులో రిమాండ్‌లో ఉన్న ఇతని భార్య వర్సిటీ రోజువారి వేతన ఉద్యోగి కె.దుర్గాంబికనూ విధుల నుంచి వెంటనే తొలగించారు.

Praja Sankalpa Yaatra

అన్నను చూడాలని..



ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం



బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం



వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత



జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు



వెల్లివిరిసిన ఆనందం..





అవ్వకు ఓదార్పు..



భరోసానిస్తూ..



బాదంపప్పును స్వీకరిస్తూ..




ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు



ధైర్యాన్నిస్తూ..

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు

అలుపెరుగని అడుగులు



ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.



పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..



అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ



సమస్యలు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న

● ఆనంద హేల



వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

● మమతానురాగం



జగనన్నను కలసిన అక్కాచెల్లెమ్మలు



ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..



అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..



వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం



జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం



అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు



కాశీరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం



జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు. – చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య సంతోషం!

‘‘నేను పుట్టు గుడ్డివాడిని. జనాల బాధల్ని తెలుసుకునేందుకు ఎక్కడి నుంచో జగనన్న వస్తా ఉండాడని తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూడలేను. కనీసం ఆ సామి గొంతు వింటే సాలనుకున్నా. కానీ అన్న నన్ను తాకినాడు. నాతో మాట్లాడినాడు. నా బాగోగులు అడిగినాడు. ఇంతకన్నా ఏం కావాలి సామీ..’’ అంటూ వాల్మీకిపురానికి చెందిన దేశయ్య తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఆయన తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు పక్కన నిలబడి జననేత కోసం ఎదురు చూస్తున్నాడు.. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని ఆనందానికి లోనయ్యారు.



పరిహారం ఇవ్వలేదన్నా

‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారి పల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



ఊరి చివరనే పూరిపాకలు

‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

